తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
సోమవారం
18 మార్చి 2024
సంపుటి : 01
సంచిక : 290
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## బీఆర్ఎస్‌లో చేరుతున్నా

- బీఎస్పీ మాజీ అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

తరంగాలు–హైదరాబాదు

బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ సమక్షంలో సోమవారం నేను ఆ పార్టీలో చేరుతున్నట్టు బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆదివారం ట్వీట్ చేశారు. "నేను నా రాజకీయ భవితవ్యంపై ఆదివారం రోజు హైదరాబాదులో వందలాది శ్రేయోభిలాషులు, ఆప్తులు, అభిమానులందరితో మేథోమథనం జరిపాను. ఆ సభలో రకరకాల అభిప్రాయాలు వచ్చాయి. కానీ నా మీద నమ్మకంతో నేను ఏ నిర్ణయం తీసుకున్నా నా వెంటనే నడుస్తామని మాట ఇచ్చిన అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. తెలంగాణ విశాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, దేశంలో లౌకికత్వాన్ని కాపాడడం కోసం, రాజ్యాంగ రక్షణ కోసం, బహుజనుల అభ్యున్నతి కోసం బీఆర్ఎస్‌లో చేరుతున్నాను. నేను ఎక్కడున్నా బహుజన మహనీయుల సిద్ధాంతాన్ని గుండెలో పదిలంగా దాచుకుంటా. వాళ్ల కలలను నిజం చేసే దిశగా పయనిస్తా. దయచేసి నిండు మనసుతో ఆశీర్వదించండి' అని పేర్కొన్నారు



# ఇక నా రాజకీయం చూపిస్తా!

- సామాజిక న్యాయానికి తొలి ప్రాధాన్యత
- ఇదే ప్రభుత్వ విధానం
- బతుకమ్మ, బోనాలు వేడుకల్లో ప్లాస్టిక్ పూలు ఉండవు
- వ్యవస్థలోని గంజాయి మొక్కల్ని పెకలిస్తాం
- ఫోన్‌ట్యాపింగ్‌పై కేంద్రం విచారణకు ఆదేశించాలి
- ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు కావాలంటే దరఖాస్తులు చేసుకోవాల్సిందే
- నిజాంకు నకలు కేసీఆర్ : వందరోజుల పాలనపై మీట్ ది ప్రెస్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

తరంగాలు –హైదరాబాద్

రాష్ట్రంలో ఆదాయం పెంచి, పేదలకు పంచడమే తమ ప్రభుత్వ విధానమని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. దానికోసం వ్యవస్థల్ని ప్రక్షాళన చేస్తూ, దుబారాను కట్టడి చేస్తున్నామనీ, అనవసర వ్యయాలు తగ్గిస్తే ఆదాయం పెరిగినట్టేనని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వంద రోజుల పాలన పూర్తయిన సందర్భంగా తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో ఆదివారంనాడిక్కడి బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో 'మీట్ ది ప్రెస్' నిర్వహించారు. దీనిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొని వందరోజుల పాలన, ప్రభుత్వ ప్రాధాన్యతలు, భవిష్యత్ ప్రణాళికలు వివరించారు. విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. "దుబారా తగ్గిస్తే, సంపద సృష్టించినట్టే. ప్రాధాన్యతలు నిర్ణయించుకొని, దుర్వినియోగాన్ని నియంత్రిస్తున్నాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మ్యాచింగ్ గ్రాంట్‌లు ఉంటాయి. ఇది సాగునీటి ప్రాజెక్టులకూ వర్తిస్తుంది. 2015లో మోడీ సర్కారు జాతీయ ప్రాజెక్టుల విధానాన్నే రద్దు చేసింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎప్పుడు ఢిల్లీ వెళ్లినా జాతీయ ప్రాజెక్ట్ ఇవ్వాలని లెటర్ ఇచ్చి వచ్చేవారు. ఆ స్కీమే లేనప్పుడు లెటర్లు ఇచ్చి ఏం ప్రయోజనం. కేంద్రం పీఎమ్‌కేఎస్‌వై -మిగతా 2 లో

# కారు దిగుతున్న నేతలు

- ఇదే దారిలో ఇంకొంత మంది నేతలు..
- కమలాన్ని దాటుకుంటూ హస్తం గూటికి
- మొన్న జితేందర్‌రెడ్డి, పసునూరు
- నేడు ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే దానం
- గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు త్వరలో ఖాళీ.!
- ఆ తర్వాత ఒకరికి మంత్రి పదవి
- బీజేపీ ఎంపీ సోయంబాపూరావు కూడా



తరంగాలు –హైదరాబాద్

"మేం గేట్లు తెరిస్తే బీఆర్ఎస్ ఖాళీ అవుతుంది". ఇవి ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి అన్న మాటలు. ఇప్పుడు అన్నంత పని చేశారు. బీఆర్ఎస్ నేతలు కారు దిగి హస్తం గూటికి వరుస కడుతున్నారు. ఒకవైపు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టుతో బీఆర్ఎస్ నేతలు బాధలో ఉన్నారు. మరోవైపు పాత వారిని కాదని బీజేపీ కొత్త వారికి టికెట్లు ఇచ్చి, పెద్ద పీట వేయడంతో ఆ పార్టీలో అంతర్గత అసంతృప్తి రగులుతున్నది. ఆ రెండు పార్టీలు అంతర్గత ఇబ్బందులను ఎదుర్కొటున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా గేట్లెత్తేయడంతో ప్రత్యర్థి పార్టీలకు ఊహించని షాకులు తగులుతున్నాయి. ఈ పరిణామాలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమవుతున్నాయి. మొన్న బీజేపీ నేత, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ కాంగ్రెస్ గూటికి చేరారు. నిన్న చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్‌లో బలమైన బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే దానం నాగేందర్‌లు కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో ఈ చేరికలు ఊపందుకున్నాయి. ఇదే ఊపులో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని -మిగతా 2 లో



## నిరాశ పరిచిన మోడీ ప్రసంగం

- ప్రస్తావన లేని హెూదా,విభజన హామీలు
- కార్యకర్తల్లోనూ అసంతృప్తి

తరంగాలు– అమరావతి బ్యూరో

టిడిపి–జనసేన–బిజెపి నిర్వహించిన తొలి ఎన్నికల సభలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగం నిరాశ పరిచింది. రాష్ట్ర ప్రజలతోపాటు టిడిపి–జనసేన కార్యకర్తల్లో కూడా అసంతృప్తి నెలకొంది. రాష్ట్ర విభజన హామీలు, ప్రత్యేక హెూదా ఊసే లేదు. అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం, విశాఖరైల్వే జోన్ వంటి అంశాలపై పల్లెత్తు మాట కూడా అనలేదు. టిడిపి, అధినేతలను పొగడటం ఎన్‌డిఏ కూటమికి ఓటేయాలని పదేపదే అనడం తప్ప కేంద్రం నుంచి రాష్ట్ర అభివృద్ధికి ఎలాంటి సహకారం అందిస్తామనే -మిగతా 2 లో



## నేటి నుంచే టెన్త్ పరీక్షలు

- హాజరుకానున్న 5.08 లక్షల మంది
- పరీక్ష నిర్వహణకు పగడ్బందీగా ఏర్పాట్లు విద్యాశాఖ వెల్లడి.

తరంగాలు–హైదరాబాద్ . రాష్ట్రంలో సోమవారం నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి ఏప్రిల్ 2 వరకు జరిగే పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 5,08,385 మంది విద్యార్థులు హాజరుకానున్నారు -మిగతా 2 లో

## బీజేపీకి అంత సీన్‌లేదు

–రాజ్యాంగాన్ని మార్చేంత ధైర్యమూ లేదు : రాహుల్ గాంధీ



తరంగాలు–ముంబయి

బీజేపీది హడావుడి మాత్రమేనని, రాజ్యాంగాన్ని మార్చేంత ధైర్యం లేదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. రాజ్యాంగ సవరణలకు, అవసరమైన మార్పులకు పార్లమెంటు ఉభయ సభల్లో తమ పార్టీకి మూడోవంతు మెజార్టీ అవసరమని బీజేపీ ఎంపీ అనంత్‌కుమార్ హెగ్డే ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఆదివారం ప్రియాంకగాంధీతో కలిసి ముంబయిలో -మిగతా 2 లో

## కేజ్రీవాల్‌కు మరోసారి ఈడీ సమన్లు

తరంగాలు–న్యూఢిల్లీ

ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆదివారం మరోసారి సమన్లు జారీ చేసింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈ నెల 21న విచారణకు హాజరుకావాలని ఆదేశించినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. కేజ్రీవాల్‌కు ఇడి సమన్లు జారీ చేయడం వరుసగా ఇది తొమ్మిదోసారి. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఎ) కింద కేజ్రీవాల్ వాంగ్మూలాన్ని నమోదు చేసేందుకు తొమ్మిదవసారి సమన్లు **జారీ చేసినట్టు ఆ వర్గాలు వెల్లడించాయి.**

ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో సమన్లకు కేజ్రీవాల్ స్పందించడం లేదంటూ ఢిల్లీ కోర్టులో ఈడీ రెండు ఫిర్యాదులు నమోదు చేసింది. ఈ ఫిర్యాదులపై విచారణ సందర్భంగా కేజ్రీవాల్ -మిగతా 2 లో



# కారు దిగుతున్న నేతలు

(మొదటి తరువాయి)

ఎమ్మెల్యేలు వరదలా వస్తారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఎన్నికలలోపు అందరూ చేరడం పూర్తి కాగానే, గ్రేటర్ నుంచి ఒకరిద్దరికి మంత్రి పదవులు కూడా ఇస్తారనే టాక్ నడుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రమంతటా కాంగ్రెస్ గాలి వీచినా, గ్రేటర్ హైదరాబాద్‌లో మాత్రం కాంగ్రెస్‌కు ఎదురు గాలి వీచింది. ఈ లోటు పూడ్చుకునేందుకు చాలా కాలంగా కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నది. ఇదిలా ఉండగా, రాష్ట్రంలో 14 సీట్లు గెలువాలనే ఎన్నికల వ్యూహంలో భాగంగానే కాంగ్రెస్ నాలుగు నియోజకవర్గాలకే అభ్యర్థులను ప్రకటించింది. మిగతా 13 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించకుండా వ్యూహాత్మకంగా ఆపింది. ఇతర పార్టీల నుంచి బలమైన నేతలు వచ్చే అవకాశం ఉండటంతో వారి కోసమే టికెట్లను ఆపిందని ఆ వర్గాలు అంటున్నాయి. బీఆర్ఎస్ పార్టీకి చెందిన 26 మంది ఎమ్మెల్యేలు కలిసి కట్టుగా బీఆర్ఎస్ ఎల్పీని సీఎల్పీలో విలీనం చేస్తారనే టాక్ వైరల్ అవుతున్నది. అయితే కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వారు అసంతృప్తికి గురి కాకుండా కాంగ్రెస్ ముందుస్తు చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే 37 కార్పొరేషన్లకు చైర్మెన్లను ప్రకటించి జాతరను తలపించింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో టికెట్ దక్కని నాయకులకు, అనుబంధ సంఘాల నాయకులకు చైర్మెన్ పదవులిచ్చి అసంతృప్తిని చల్లారించింది. త్వరలోనే మరికొంత మందికి కార్పొరేషన్ పదవులు ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే బీఆర్ఎస్ 7 సీట్లకు అభ్యర్థులను ఎంపిక చేసింది. ఆ పార్టీ ప్రకటించిన అభ్యర్థుల్లో కూడా చాలా మంది నాయకులు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. చెవెళ్ల నుంచి రంజిత్‌రెడ్డిని ప్రకటించినప్పటికీ ఆయన కాంగ్రెస్‌లో చేరారంటే బీఆర్ఎస్ పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. బీజేపీ 15 పార్లమెంటు నియోజక వర్గాలకు అభ్యర్థులను ప్రకటించింది. మరో రెండింటికి ప్రకటించాల్సి ఉన్నది. ఈ క్రమంలో సీటు దక్కని బీజేపీ ఎంపీ సోయంబాపూ రావు కూడా కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉన్నదని పార్టీ నేతలు చెబుతున్నారు. ఎన్నికల దగర్గ పడే కొద్దీ ఈ చేరికలు మరింత ఊపందుకునేలా కాంగ్రెస్ పార్టీ వ్యూహత్మంగా ముందుకు సాగుతున్నది.

# నిరాశ పరిచిన మోడీ ప్రసంగం



(మొదటి తరువాయి)

అంశం ప్రస్తావించలేదు. రాష్ట్రాభివృద్ధికి అవసరమైన రోడ్ మ్యాప్‌ను మోడీ, చంద్రబాబు, పవన్ ప్రకటిస్తారని మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎదురుచూశారు. అయితే అన్ని రాష్ట్రాలకు ఇస్తున్నట్లే రాష్ట్రానికి ఇస్తున్న జల్‌జీవన్, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలను తాము రాష్ట్రంలో అమలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకొచ్చారు. గత పదేళ్ల నుంచి రాష్ట్రానికి ఏం చేశారో చెప్పలేకపోయారు. ఇరు పార్టీల అధినేతలు వైసిపి అధినేత జగన్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించడానికే పరిమితమైపోయారు. 2018లో ఎన్‌డిఎ కూటమి నుంచి బయటకు వచ్చిన చంద్రబాబుపై మోడీ గతంలో తీవ్ర విమర్శలు చేశారు. పోలవరాన్ని ఎటిఎంగా మార్చుకున్నారని ఆరోపించారు. ఎన్‌డిఎతో పొత్తు ఖరారైన తరువాత వైసిపి అధినేతపై కూడా మోడీ అలానే విమర్శలు చేస్తారని భావించారు. కానీ జగన్‌ను ఒక్క మాట కూడా అనలేదు. కాంగ్రెస్‌పై ఎప్పటిలాగే విమర్శలు చేశారు.

**పొగడ్తలతో సరి**

మోడీని చంద్రబాబు, పవన్ పొగడ్తలతో ముంచెత్తారు. రాష్ట్రానికి ఏమి కావాలో ఇద్దరూ మోడీ ముందు మాట్లాడలేకపోయారు. ఎన్‌డిఎ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని కోరారు గానీ విభజన హామీలు, హెూదా, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, రాజధాని నిర్మాణం, పోలవరం అంశాల గురించి కనీసం ప్రస్తావించలేదు.

**ప్రజాగళం సభ బాగా జరిగింది.. సభ అనంతరం పవన్, చంద్రబాబుతో మోడీ**

కూటమి సభ బాగా జరిగిందని, ప్రజల్లో ఉత్సాహం కనిపించిందని ప్రధాని మోడీ అన్నారు. బొప్పూడి సభ అనంతరం ప్రధాని మోడీతో చంద్రబాబు, పవన్‌కల్యాణ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు అరెస్టు, ఆయన ఆరోగ్యంపైనా మోడీ అడిగినట్లు తెలిసింది. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులను ప్రధానికి చంద్రబాబు, పవన్ మోడీకి వివరించారు.

# కేజ్రీవాల్‌కు మరోసారి ఈడీ సమన్లు

(మొదటి తరువాయి)



కోర్టు ముందు శనివారం హాజరయ్యారు. చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఆయనకు బెయిల్ మంజూరు చేశారు. ఆ మరుసటి రోజే ఈడీ తొమ్మిదోసారి కేజ్రీవాల్‌కు సమన్లు జారీ చేయడం గమనార్హం. ఇదే కేసులో బీఆర్ఎస్ నేత కె.కవితను రెండు రోజుల క్రితం ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. ఇప్పటికే ఈ కేసులో ఆప్ నేతలు మనీశ్ సిసోడియా, సంజరుసింగ్, విజరు నాయర్‌లను ఈడీ అరెస్టు చేసింది.

**కేజ్రీవాల్‌పై మరో తప్పుడు కేసు : ఆప్ మంత్రి అతిషీ**

కేజ్రీవాల్‌పై మరో తప్పుడు కేసు బనాయించారని ఆప్ మంత్రి అతిషీ మండిపడ్డారు. ఆమె ఆదివారం మీడియాతో మాట్లాడుతూ మద్యంకేసులో కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేయలేమని భావించిన కేంద్రం ఇప్పుడు మరో తప్పుడు కేసుతో కేజ్రీవాల్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తోందని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారం చేయకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని, అందులో భాగంగానే తాజాగా సమన్లు జారీ చేసిందని విమర్శించారు. కేజ్రీవాల్‌కు శనివారం సాయంత్రం ఈడీ నుంచి మరోసారి సమన్లు అందాయని, ఢిల్లీ జల్ బోర్డ్‌కు సంబంధించిన కేసులో మార్చి 21న ఈడీ కేంద్ర కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని ఆ సమన్లలో పేర్కొన్నారని తెలిపారు. ఈ కేసు గురించి ఎవరికీ తెలియదని, ఇదో తప్పుడు కేసని అతిషీ పేర్కొన్నారు.

# ఇక నా రాజకీయం చూపిస్తా!

(మొదటి తరువాయి)




అనే కొత్త పథకం తెచ్చింది. దానిలో నిర్ణీత ఫార్మట్‌లో దరఖాస్తు చేసుకుంటే కేంద్రం నుంచి నిధులు వస్తాయి. 60 శాతం కేంద్ర నిధులు ఇస్తే, రాష్ట్రం 40 శాతం నిధుల్ని ఖర్చు చేస్తుంది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు ఆ ఫార్మట్‌లో దరఖాస్తు చేసుకోమని చెప్తే, కేసీఆర్ వినలేదు. కేంద్రమంత్రి షెకావత్ ఇదే విషయాన్ని మాకు చెప్పారు. వెంటనే ఫార్మట్ మార్చి మేం దరఖాస్తు చేసుకున్నాం. కేంద్ర పథకాలను వినియోగించుకోవడం రాష్ట్రాల హక్కు. దీనివల్ల ప్రాజెక్టుల కోసం కొత్తగా అప్పులు చేయాల్సిన అవసరం ఉండదు. అది సంపద సృష్టే. గత ప్రభుత్వానికి ఈ మాత్రం సోయి లేకుండా పోయింది. జీఎస్టీలో నచ్చినోళ్లకు వేలకోట్ల రూపాయలు వదిలేశారు. దీనిపై మా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తే మొదటి నెలలో రూ.289 కోట్ల అదనపు ఆదాయం వచ్చింది. రెండో నెలలో రూ.550 కోట్లు, ఈ నెల రూ.700 కోట్లకు ఆదాయం చేరుతున్నది. వచ్చే మూడు నెలల్లో ప్రభుత్వానికి ప్రతినెలా కనీసం రూ.వెయ్యి కోట్ల ఆదాయం దీనినుంచే వస్తుంది. ఎక్సైజ్ శాఖ టానిక్ అనే సంస్థపై దాడులు చేసి, లెక్కల్ని బయటకు తీస్తే ఒక్కనెలలోనే దాదాపు రూ.200 కోట్ల పన్ను ఎగవేత బయటపడింది. గత ప్రభుత్వం నచ్చితే నజరానా లేకుంటే జరిమానా అన్నట్టే వ్యవహరించింది. దోపిడీ దారులకు సహకరించింది. ప్రతినెలా రూ.వెయ్యి కోట్లు అదనంగా వస్తే ఆ సొమ్ము సంక్షేమ పథకాలకు అక్కరకు వస్తుంది" అని రేవంత్‌రెడ్డి వివరించారు. గృహజ్యోతి స్కీంపై 'నవతెలంగాణ' అడిగిన ప్రశ్నపై స్పందిస్తూ 'రేషన్‌కార్డులు ఉన్నవారందరికీ కరెంటు కనెక్షన్లు ఉండవు. కొందరు ఆరోగ్య శ్రీ కోసం, మరికొందరు బియ్యం కోసం రేషన్‌కార్డులు తీసుకున్నారు. గ్రామసభల్లో గృహజ్యోతి కోసం 62 లక్షల దరఖాస్తులు వచ్చాయి. డేటా ఎనాలిసిస్‌తో సరిపోల్చితే 42 లక్షల దరఖాస్తులు అర్హమైనవిగా తేలాయి. వారిలో 38 లక్షల మందికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. ఇది నిరంతర ప్రక్రియ. అర్హులందరికీ ఇస్తాం. అనర్హులకు ఒక్కరికీ ఇవ్వం" అని స్పష్టం చేశారు.

సామాజిక న్యాయం

"కాంగ్రెస్‌పార్టీ సామాజిక న్యాయానికి తొలి ప్రాధాన్యత ఇస్తుంది. సీఎంఓ నుంచి కిందిస్థాయి వరకు పగడ్బందీగా సామాజిక సమతుల్యత బాధ్యతను తీసుకుంటాం. ఉద్దేశ్యపూర్వకంగా విమర్శలు చేసేవారిపట్ల జాలి పడటం తప్ప, మనం ఏమీ చేయలేం" అంటూ ఇటీవలి నియామకాల వివరాలు వెల్లడించారు.

విచారణలు చేస్తున్నాం

"గత ప్రభుత్వ అవినీతి వందల కోట్లు కాదు. వేలకోట్లకు వెళ్లింది. దానిపై విచారణలకు ఆదేశించాం. ఎవర్నీ వదలం. రాజ్యాగబద్ధంగా క్రమపద్ధతిలోనే విచారణలు జరుగుతాయి. వ్యక్తిగత కక్షసాధింపు చర్యలు ఉండవు. పారదర్శక విచారణలు చేస్తాం. బాధ్యులను శిక్షిస్తాం" అని చెప్పారు.

**ప్లాస్టిక్ పూలు ఉండవు**

"బలగం సినిమాకు, పాటలకు ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదు. సినిమా ద్వారా కొందరు వ్యాపారం చేసుకున్నారు" అని ముఖ్యమంత్రి ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. బతుకమ్మ అమ్మమ్మ, నాయనమ్మల కాలం నుంచి సంప్రదాయంగా నడుస్తుంది. గత ప్రభుత్వం మాదిరి ప్లాస్టిక్ పూలతో ఈసారి బతుకమ్మలు ఉండకపోవచ్చు. బంతిపూలు, ప్రకృతి సిద్ధంగానే వేడుకలు జరుగుతాయి. బతుకమ్మ, బోనాలు వంటి పండుగలు కాలంతో పాటే కొనసాగుతూ ఉంటాయి" అని చెప్పారు.

**జీవోలు దాచం**

"ప్రభుత్వ జీవోలు దాచాల్సిన అవసరం మాకు లేదు. దీనిపై ఇటీవలే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో మాట్లాడాను. పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తాం. అన్నీ ఆన్‌లైన్‌లో పెడతాం. త్వరలోనే సమాచార శాఖ కమిషనర్ల నియామకం చేపడతాం" అని అన్నారు.

**సైకో ఫ్యాన్స్**

ఈ ఏడాది వర్షాలు సరిగా పడలేదు. కరువు పరిస్థితులు నెలకొన్నాయి. అవసరానికి మించి విద్యుత్ ఇస్తున్నా, కోతలు విధిస్తున్నారు. ఎక్కడ వీఐపీలు ఉంటే అక్కడ కరెంటు కోతలు పెడుతున్నారు. ఏంటని విచారణ చేస్తే, కొందరు పిచ్చోళ్లు గత వాసనలు పోగొట్టుకోలేక, ఈ ప్రభుత్వాన్ని బదనాం చేయాలని ప్రయత్నిస్తున్నారని తేలింది. దీనితో కరెంటు కట్‌చేస్తే ఉద్యోగాలు ఊడగొడతామని చెప్పాల్సి వచ్చింది. కొందరిపై చర్యలు తీసుకున్నాం. ఇప్పుడిప్పుడే వ్యవస్థ కొంత గాడిన పడుతుంది. సైకో ఫ్యాన్స్ కొందరు ఉన్నారు. ప్రభుత్వం మారేసరికి వాళ్లు సహించలేకపోతున్నారు. గత ఏడాది ఇదే రోజు ఎంత కరెంటు ఇచ్చారు%‰%ఇప్పుడు ఎంత కరెంటు ఇస్తున్నారనే లెక్కలు తీసి మీడియాకు ఇస్తున్నాం. ప్రభుత్వానికి స్పష్టత ఉంది. వ్యవస్థల్లో కొన్ని గంజాయి మొక్కలు పాతుకొని ఉన్నాయి. వాటిని పీకే ప్రయత్నం చేస్తున్నాం" అని అన్నారు.

**ఈఆర్సీ చైర్మెన్‌కు ఝలక్**

'గృహజ్యోతి స్కీంకు తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి(టీఎస్ఈఆర్సీ) అతి తెలివి ప్రదర్శిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ప్రభుత్వం మొదట డిస్కంలకు డబ్బు చెల్లించి, ఆ తర్వాత గృహలక్ష్మి అమలు చేసుకోవాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది.

ఆ సంస్థను నడిపే 'తన్నీరు'ను అడుతున్నా. ఇలాంటి ఆర్డర్ గత ప్రభుత్వంలో ఎందుకు ఇవ్వలేదు. రైతులకు ఉచిత కరెంటు ఇస్తామని ఆ ప్రభుత్వం దరఖాస్తు చేసుకున్నప్పుడు చైర్మెన్ ఏం చేస్తున్నారు. కొన్ని వ్యవస్థల్లో కొందరు పాతవాసనలతో కూర్చుని ఉన్నారు. వారు మమ్మల్ని ఏదో విధంగా ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు. కానీ ఎక్కువ కాలం వారిని అక్కడ ఉండనివ్వం' అని తేల్చిచెప్పారు.

**ధరణిపై**

"ధరణి నిర్వహణ గతంలో ప్రయివేటు సంస్థ చేతిలో ఉంటే, దాన్ని సీజీజీకి అప్పగించాం. ఈ పోర్టల్‌ను ఫోరెన్సిక్ ఆడిట్ చేయిస్తే తప్ప, మరిన్ని వివరాలు వెల్లడయ్యే పరిస్థితి లేదు. 2014 కు ముందు ఉన్న భూములు ఎవరి పేర్లపై ఉన్నాయి. తర్వాత పేర్లు ఎలా మారాయి. ప్రభుత్వ భూములు పెద్దల పేర్లపైకి ఎలా వచ్చాయనే విషయాలు తేలాలంటే ఫోరెన్సిక్ ఆడిట్ తప్పనిసరి. ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నాం. తప్పులకు కారకులను గుర్తించి, కచ్చితంగా చట్ట ప్రకారం శిక్షిస్తాం" అని చెప్పారు.

కుక్క కాటుకు%‰

%"ఈ వంద రోజులు మా దృష్టి పరిపాలనపైనే పెట్టాం. కానీ ప్రభుత్వాన్ని పడగొడతామని బీజేపీ, బీఆర్ఎస్ ప్రకటనలు చేస్తుంటే, దాన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మాపై ఉంది. ఈ వంద రోజుల్లో మేం ఎలాంటి ఫిరాయింపులు కానీ, ఇతర ప్రయత్నాలు ఏమీ చేయలేదు. కానీ కుక్క కాటుకు చెప్పుదెబ్బ అన్నట్టు%‰% కొట్టకుండా ఉండలేం. ఇప్పటి వరకు ముఖ్యమంత్రిగా పనిచేశా. ఎన్నికల నగారా మోగింది కాబట్టి ఇకనుంచి పార్టీ అధ్యక్షుడిగా నా రాజకీయం చూపిస్తా. దానిలో భాగంగానే ఈరోజే ఒక గేటు ఓపెన్ చేసి, చేరికల్ని ఆహ్వానించాం" అని అన్నారు.

**ఉద్యోగాలు**

'ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చే బోర్డులన్నీ స్వతంత్ర సంస్థలు అనీ, పరీక్షలు, లీకేజీలు, ప్రశ్నాపత్రాల అమ్మకాలతో తమకేం సంబంధం లేదని 'బావాబామ్మర్దులు చెప్పారు. అదే ఉద్యోగాలను అవే బోర్డులు ఇస్తే మేమే ఇచ్చాం అని ఎలా క్లెయిమ్ చేసుకుంటారు? మంచి మీదైతే, చెడూకూ మీరే బాధ్యత వహించాలి కదా? మూడు నెలల్లో మేం 30వేల ఉద్యోగాలు ఇచ్చాం. బోర్డుల్లో పెట్టిన చిక్కుముడులు అన్నీ ఒక్కొక్కటిగా విప్పుతూ, పూర్తి ప్రక్షాళన చేపట్టాం" అని తెలిపారు.

విచారణ చేసుకోండి

"ఫోన్‌ట్యాపింగ్‌పై ఈటల రాజేందర్‌కు చెందిన పార్టీనే కేంద్రంలో ఉంది. విచారణకు ఆదేశించమని చెప్పండి. ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉన్నాం. గత ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్‌లు చేసినవాళ్లు ఇప్పుడు ఎక్కడ ఉన్నారో అందరూ చూస్తూనే ఉన్నారు. చిల్లర మల్లర ఆరోపణల ద్వారా ఈటల ఎలాంటి ప్రయోజనం పొందరు. నిన్న వాళ్ల దగ్గరి మిత్రుడి దగ్గర రూ.7 కోట్లు పట్టుబడ్డాయి. బహుశా ఫోన్ ట్యాపింగ్ వల్ల సమాచారం తెలిసిందని ఆయన అనుకుంటున్నారేమో%‰%అలాంటిదేం లేదు. అక్కడ ఉన్నవారే సమాచారం ఇచ్చారు. డబ్బులు దొరికాయి" అని విలేకరులు అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఆందోళన వద్దు

రైతు భరోసాపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఇప్పటి వరకు 5 ఎకరాలు ఉన్న 68 లక్షల మందికి ఖాతాల్లో డబ్బులు పడ్డాయి. ప్రభుత్వం ఇచ్చే ఏ సంక్షేమ కార్యక్రమం కావాలన్నా దరఖాస్తు చేసుకోవాలి. దాన్ని పరిశీలిస్తాం. అనర్హులకు ఇవ్వం. 30 ఏండ్ల క్రితం ఏర్పడిన కాలనీలకూ లక్షల రూపాయలు రైతుబంధు కింద వస్తున్నాయి. నిజమైన లబ్ధిదారులకే అమలు చేస్తాం" అని స్పష్టత ఇచ్చారు.

# బీజేపీకి అంత సీన్‌లేదు

(మొదటి తరువాయి)




జోడో న్యారు సంకల్ప్ పాదయాత్ర' నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడారు. సత్యం, ప్రజల మద్దతు తమవైపే ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం జరుగుతోన్న యుద్ధం బీజేపీ, కాంగ్రెస్‌ల మధ్య మాత్రమే కాదని, రెండు సిద్ధాంతాల మధ్య పోటీ నెలకొందని అన్నారు. అధికారం మొత్తం ఒకే దగ్గర ఉండాలని ఆ పార్టీ కోరుకుంటోందని, అధికార వికేంద్రీకరణ జరగాలని, ప్రజల గొంతుకను వినిపించాలని తాము భావిస్తున్నామని తెలిపారు. జ్ఞానం ఒకరి దగ్గరే ఉంటుందని, రైతులు, కార్మికులు, నిరుద్యోగ యువతకు జ్ఞానం ఉండదని బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు భావిస్తున్నాయని విమర్శించారు. ఓ వ్యక్తి ఐఐటీ డిగ్రీ పొందినంత మాత్రాన అతను రైతు కంటే ఎక్కువ తెలివైనవాడని కాదని రాహుల్ గాంధీ అన్నారు. జనవరి 14న మణిపూర్‌లో ప్రారంభించిన భారత్ జోడో న్యారు యాత్రను 63వ రోజైన శనివారం సాయంత్రం ముంబయిలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సార్మకం 'చైత్యభూమి' వద్ద ముగించారు. ఈ సందర్భంగా అంబేద్కర్‌కు నివాళు లర్పించారు. రాజ్యాంగ ప్రవేశికను చదివారు.

# నేటి నుంచే టెన్త్ పరీక్షలు

(మొదటి తరువాయి)

9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు కొనసాగుతాయి అయితే ఈ నెల 26,27 తేదీల్లో జరిగే ఫిజిక్స్ బయోలోజి పరీక్షలు మాత్రం ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకు ఉంటాయి నిర్ణీత పరీక్ష సమయానికి ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని ప్రభుత్వ పరీక్ష విభాగం అధికారులు ఇప్పటికే డిఈఓ లకు సిఎస్ లకు ఆదేశాలు జారీ చేశారు. కాగా పరీక్షలలో పగడ్బందీగా నిర్వహించినందుకు అన్ని ఏర్పాట్లు నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు ప్రకటించారు. గత ఏడాది వరంగల్ లో జరిగిన ఘటన నైపద్యంలో.. ఈసారి పరీక్ష కేంద్రాల సిబ్బందితోపాటు తనిఖీలకు వచ్చే అధికారులు కూడా ఫోన్ లను బయటపెట్టేలే ఆదేశాలు జారీ చేశారు

# జూన్ 2నే అరుణాచల్, సిక్కిం అసెంబ్లీల కౌంటింగ్

తరంగాలు.న్యూఢిల్లీ : అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌లో ఎన్నికల కమిషన్ (ఈసీ) మార్పులు చేసింది. ఈ రెండు రాష్ట్రాల అసెంబ్లీల గడువు జూన్ 2తో ముగియనున్నందున కౌంటింగ్ తేదీని జూన్ 4కి బదులుగా జూన్ 2కు మార్పు చేసినట్లు ఇసి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. లోక్‌సభ ఎన్నికలతోపాటు నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ జూన్ 4న చేపట్టనున్నట్టు శనివారం ప్రకటించిన ఈసీ, ఆదివారం ఈ మేరకు మార్పులు చేసింది. ఆ రెండు రాష్ట్రాల్లోని పార్లమెంట్ నియోజకవర్గాల కౌంటింగ్‌లో ఎలాంటి మార్పు ఉండదని పేర్కొంది. అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాలతోపాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలలోనూ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

# కార్యకర్తలు సర్దుకుపోవాలి

-: అన్నా



తరంగాలు/మార్కాపురం: తర్లుపాడులో ఏర్పాటు చేసిన వైసిపి కార్యకర్తల సమావేశంలో మార్కాపురం ఇన్‌ఛార్జి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా రాంబాబు మాట్లాడుతూ కలిసికట్టుగా అందరూ జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకునే బాధ్యత తీసుకోవాలని కోరారు. చిన్న చిన్న మనస్పర్థలను సర్దుకొనిపోతూ పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వెన్నా ఇందిర, ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, సర్పంచ్ పల్లెపోగు వరాలు, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగుర్‌వలి, సొసైటీ అధ్యక్షులు ఎక్కంటి రామిరెడ్డి, మండలం కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, కోఆప్షన్ అక్బర్‌వలి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు దూదేకుల పెద్దమస్తాన్, వైసిపీ నాయకులు కంది ప్రమీలరెడ్డి, మీర్జపేట ఎంపీటీసీ దేవిరెడ్డి పార్వతి, రమేష్ రెడ్డి, సర్పంచ్ మీరయ్య, జెసిసి కన్వీనర్ రామాంజనేయ రెడ్డి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మూగ జీవాల మూగ రోదనను పట్టించుకోండి

- : ఉప్పాక పంచాయతీ ప్రజలు.
- దహన సంస్కారాలకు దారిలేని దారుణ పరిస్థితి.
- గత ప్రభుత్వం ఇచ్చిన హామీని దయచేసి నెరవేర్చండి





వంతెన నిర్మాణం చేపట్టాలని గ్రామస్తుల వేడుకోలు :

పినపాక/తరంగాలు

అసలే ఎండాకాలం....! ఆపై పశువులకు మేత దొరకటం చాలా కష్టం. అటువంటి మేతను సంపాదించుకునే క్రమంలో వాటి ప్రయాణం మరింత నరకం. ఈ గ్రామంలో రహదారి సమస్య ...... మూగజీవులకు ఎంతో, మరణించిన వ్యక్తిని దహనం చేయడానికి కూడా అంతే కష్టం. కనీస రహదారి సౌకర్యం లేకపోవడం గతంలో నిర్మించిన చిన్న వంతెన వర్షాలకు కొట్టుకపోవటం జరిగింది. గత ప్రభుత్వాల హయాంలో సందు సందున సిమెంటు రోడ్డు ప్రతీ గ్రామంలో అద్భుతమైన రహదారులను నిర్మించామని చెప్పుకున్న నాటి ప్రభుత్వం మాటలకి పరిమితమైందని అర్థమవుతుంది.

**వంతెన నిర్మాణం చేపట్టాలని గ్రామస్తుల వేడుకోలు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,పినపాక మండలం ,ఉప్పాక పంచాయతీలో దాదాపు వేయి కుటుంబాలతో జీవనం సాగిస్తున్నాయి. రావి చెట్టు గూడెం నుండి ఉయ్యాల చేరువు అలుగు పక్కనుండి వాగు దాటి వైకుంఠధామం ముందు నుండి మూగజీవాలు పశువులు, గేదలు, మేకలు అడవికి మేతకు వెళ్లే క్రమంలో గతంలో ఉన్న మట్టి రహదారి 2023 జూలై నెలలో వచ్చిన తుఫానులకు వాగు పై ఉన్న చిన్న వంతెన కొట్టుకపోవడంతో పెద్ద గొయ్యి ఏర్పడింది. వచ్చే మూడు నెలల్లో వర్షాకాలం మొదలవుతుంది ఎర్ర చెరువు నుండి ఉయ్యాల చెరువుకు నీరు వచ్చే వాగు మరియు వైకుంఠధామానికి అందులో నుండి మనుషులు రాకపోకలకు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనం గాని, ట్రాక్టర్ గాని వెళ్లే పరిస్థితి లేదు. ఉయ్యాల చెరువు వాగు దాటి ఆవులు ,గేదెలు మేతకు వెళ్లే సందర్భాలలో మోకాలబంటి లోతులో ఉన్న బురదలో దిగబడి చనిపోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. పంచాయితీ ట్రాక్టర్ తో చెత్త సేకరణ చేసి డంపింగ్ యాడ్ కి తరలించలేని దుస్థితి

**దహన సంస్కారాలకు దారిలేని దుర్భర పరిస్థితి :**

మనిషి చనిపోతే ఈ వాగు దాటి దహన సంస్కారాలకు తీసుకువెళ్లాలి మోకాళ్ళ వంటి బురదలో మృతదేహాన్ని మోయాలంటే చాలా ఇబ్బందులు పడుతూ తీసుకెళ్లాలి ఈ ఇబ్బందులు పడలేక ఎవరి పొలాల్లో వారు మృతదేహాన్ని దహనం చేస్తున్నారు. వైకుంఠధామానికి ఈ రోడ్డు, వంతెన నూటికి నూరు శాతం ఉపయోగపడుతుంది.

**గత ప్రభుత్వ హయాంలో రహదారి నిర్మాణానికి అడుగులు:**

నాటి ప్రభుత్వ హయాంలో ఉయ్యాల చెరువు వాగుపై వంతెన నిర్మించడానికి అధికారులు వచ్చి పరిశీలించి వేగవంతంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ఇంతవరకు ఎటువంటి వంతెన పనులు మొదలు కాకపోవడం గమనార్హం. ఎన్నో ప్రభుత్వాలు వస్తూ పోతున్నాయి కానీ ఆ రోడ్డు నిర్మాణం, ఆ వంతెన నిర్మించడంలో ఇంతకుముందు వచ్చిన ప్రభుత్వాలు అన్ని విఫలమయ్యాయి.

**కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రహదారి రాత మారుతుందా. ...?**

ఇప్పుడు అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ వంతెన ఈ రహదారిపై దృష్టి సారించి మూగజీవాల రోదన రైతుల ఆవేదన తీర్చవలసిందిగా ఉప్పాక పంచాయతీ ప్రజలు కోరుకుంటున్నారు. ఈ సమస్యపై స్థానిక అధికారులు తక్షణమే పరిశీలించి సమస్య తీవ్రతను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా తమవంతు ప్రయత్నం ఏ మేరకు చేస్తారో వేచి చూడాలి.

# సాన్విక చికెన్ సెంటర్ ను ప్రారంభించిన అజీజ్ ఖాన్



తరంగాలు/హన్మకొండ జిల్లా ప్రతినిధి:

బాపూజీ నగర్ లో శోభనబోయిన బిక్షపతి నూతనంగా సాన్విక చికెన్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హనుమకొండ గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్ ,62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్,63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీరజలి, 61వ డివిజన్ కార్పొరేటర్ ఎలిగంటి రాములు హాజరై ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో సిరిల్ లారెన్స్, ఇమ్మడి బాబు, ఇప్ప శ్రీకాంత్, ప్రకాష్,బోంద్యాల్, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు






తరంగాలు/కాజీపేట

కాజీపేట రైల్వే స్టేషన్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలతో పాటు సంగ్ ఆఫీస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథి జనరల్ సెక్రెటరీ,ఎస్.సి.ఆర్.ఈ.ఎస్ , ఎన్.ఎఫ్.ఐ.ఆర్ న్యూఢిల్లీ డాక్టర్ మర్రి రాఘవయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్,63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీరజలి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సాంగ్ డివిజన్ సెక్రెటరీ, ఆల్ బ్రాంచ్ సెక్రటరీస్ చైర్మన్, సాంగ్ వింగ్ ఆఫీసర్లు, రైల్వే ఎంప్లాయిస్, మహిళా సోదరీ సోదరీమణులు, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కై పోరాటం

**-మాదిగ జెఎసి వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి.**

పినపాక/తరంగాలు

తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కులగణ చేస్తామని ప్రకటించిన దృష్ట్యా గణన అనంతరం మాదిగల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేసి మాదిగలకు 12 శాతం రిజ్వేషన్లు కల్పించాలని మాదిగ జెఎసి వ్యవస్థాపకులు,తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి డిమాండ్ చేశారు. ఆదివారం ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ నందు జరిగిన మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పిడమర్తి రవి మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించి మాదిగలకు న్యాయం చేయాలని పోరాడుతున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిమాండ్ చేసిన విధంగా మాదిగలకు ఏడు శాతం కల్పిస్తే నష్టం జరుగుతుందని చెప్పారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో మాదిగల జనాభా 12 శాతం ఉందన్నారు. ఎస్సీ వర్గీకణపై సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి మాదిగ జెఎసి కార్యాచరణ తీసుకుంటుందని పిడమర్తి రవి స్పష్టం చేశారు. ఈనెలలో రాష్ట్ర వ్యాప్తంగా ఆత్మీయ సమ్మేళనాలు పూర్తి చేసి ఈ నెల 30 వ తేదిన సంగారెడ్డి మాదిగలతో బహిరంగ సభ నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తామని చెప్పారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ మాదిగల ఓట్లను కొల్లకొట్టేందుకి ఎస్సీ వర్గకరణ అంశాన్ని ఎత్తుకుందని విమర్శించారు. వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని



హామీ ఇచ్చిన బిజెపి పదేళ్లుగా అధికారం చెలాయిస్తూ ఎన్నికల సమయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వర్గీకరణకు మద్దతు పలుకుతున్నరని ఎద్దేవా చేశారు. వర్గీకరణ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టి న్యాయం చెయ్యాల్సిన ప్రధాన మంత్రి వర్గీకరణ కు హామీ ఇవ్వటమేమిటని పిడమర్తి ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీని ఓడించాలని మాదిగలకు పిడమర్తి రవి పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో మాదిగ జెఎసి పినపాక నియోజకవర్గం ప్రతినిధి తోకల శ్రీను,సోంపల్లి తిరుపతి సోంపల్లి శ్రీను గోగు వెంకటేశ్వర్లు తోకల సతీష్ కొప్పుల రవి తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా



తరంగాలు //భద్రాద్రి ప్రతినిధి //

పదవ తరగతి విద్యార్థులు మీకు అభినందనలు అంటూ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సోమవారం 10 వ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపారు. సంవత్సర కాలం పాటు ఎంతో కృషి, పట్టుదలతో 10 తరగతి పరీక్షలకు సన్నద్ధమయ్యారని, విద్యార్థి దశకు ఎంతో కీలకమైనటువంటి పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు అని ఆశీర్వదించారు. ఎలాంటి వత్తిడి, ఆందోళనకు గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆమె సూచించారు. పరీక్ష రాసేనందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు.. పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవడానికి అదనపు బస్సులు ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, విద్యార్థులతో పాటు పర్యవేక్షణ అధికారులకు కూడా అనుమతి లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ప్రశాంత వాతావరణం ఉండేవిధంగా 144 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. అత్యవసర వైద్య కేంద్రాలు,సురక్షిత మంచినీరు, నిరంతర విద్యుత్ సరఫరా తదితర అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని, మీరందరూ ఎలాంటి అక్రమాలకు,మాల్ ప్రాక్టీస్ కు పాల్పడకుండా నిశ్చింతగా పరీక్షలు రాసి మంచి గ్రేడింగ్ తో ఉత్తీర్ణత సాధించి మన జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఆకాంక్షించారు.

# కేసీఆర్ డైరెక్షన్లోనే కవిత అరెస్ట్

తరంగాలు ప్రతినిధి హన్మకొండ:

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు కూతురు కవితను ఈడి అరెస్టు చేసిన సంగతి అందరికీ తెలిసినదే. అయితే కవిత అరెస్టుకు సంబంధించి కాంగ్రెస్ నాయకులు బీపీ నాయక్ విచిత్రంగా స్పందించారు. కేసీఆర్ ప్లాన్ ప్రకారం కవిత అరెస్టు జరిగినదని, బిజెపితో కుమ్మకు రాజకీయాల్లో ఇదొక కొత్త నాటకం అని, అరెస్టు ద్వారా అటు బిజెపి అవినీతిపరులను అరెస్టు చేసే గొప్ప ప్రభుత్వమని, ఇటు బీఆర్ఎస్ కూడా తెలంగాణ నాయకుల పైన ఢిల్లీ నాయకుల పెత్తనం ఏంటని సెంటిమెంటును రగలిస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో మైలేజ్ ఉంటుందని ఉపయోగ



పరస్పరం ఒకరినొకరు మేలు చేసుకోవడానికి ఆడుతున్న సరికొత్త డ్రామా అని చెప్పారు. మోడీకి మేలు చేయడానికి, మోడీకి వ్యతిరేకంగా ఓటును చీల్చడానికి కేసీఆర్ జాతీయ కూటమి కోసం ప్రయత్నాలు చేశారని, బండి సంజయ్ లాంటి మెరిట్ కోట నాయకులను బిజెపి సారధ్య బాధ్యతల నుండి తప్పించారన్న సంగతిని గుర్తు చేస్తూ, బీఆర్ఎస్ బిజెపిలు దండుపాళ్యం బ్యాచ్ మాదిరిగా శిఖండి రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలందరూ ఈ డ్రామాలను, కుట్రను గమనిస్తున్నారని, కవితను అరెస్టు చేసిన సానుభూతి రాదని, బిజెపికి ఓట్లు రావని తేల్చి చెప్పారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు




తరంగాలు - కమ్మర్ పల్లి :

మండలంలోని హాస కొత్తూర్ గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు ఆదివారం బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. హాసకొత్తూర్ మాజీ సర్పంచ్ కిషన్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మేడపు రమేష్, ఎస్టీ సెల్ మండల నాయకులు మోహన్ నాయక్, రాజారామ్, రేషమైన మురళి, దాస రాజేశ్వర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుంకేట రవి, కిసాన్ కేత్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగేల ప్రవీణ్, గ్రామ శాఖ అధ్యక్షలు రేవతి గంగాధర్, పాలేపు నర్సయ్య, నాయకులు భూచ్చి మల్లయ్య, గోపీడీ లింగారెడ్డి, ఏడ్ల శ్రీకాంత్, మనోహర్, బద్దం రవి, శ్రీనివాస్, తెడ్డు రమేష్, సంతోష్, రాజేందర్, శ్రీనివాస్, మహేందర్, సురేష్, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీదారుల చేతుల్లో ఎస్సారెస్పీ కెనాల్ భూములు

**-పట్టించుకోని ఎస్సారెస్పీ అధికారులు...**

తరంగాలు ప్రతినిధి/వరంగల్

వేల ఎకరాలకు సాగునీరు అందిస్తూ రైతుల కడుపు నింపుతున్న ఎస్సారెస్పీ కెనాల్ ను తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఛిద్రం చేసే పనులు దోపిడీదారులు చేస్తున్నప్పటికీ ఎస్సారెస్పీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు చూస్తున్నారు. హనుమకొండ జిల్లా పైడిపల్లి, మొగిలిచర్ల, ముస్త్యాలపల్లి, అక్కంపేట శివారులో నుండి వెళుతున్న ఎస్సారెస్పీ కెనాల్ కు ఇరువైపులా రైతులు భూములు కోల్పోయి అవార్డు తీసుకోవడం జరిగింది. ఆ భూములలో కెనాల్ కు సంబంధించిన మొరం గుట్టలు గుట్టలుగా పేరుకుపోయి ఉండేది. ప్రస్తుతం నయా దోపిడిదారులు ఆ మొరాన్ని ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా



జెసిబి ల సహాయం తో టిప్పర్లతో తరలించి అమ్ముకుని ఆస్తులు కూడబెట్టుకున్నారు. దీనివలన ఎస్సారెస్పీ కెనాల్ కట్ట బలహీనపడి తెగిపోయి ఊర్లకు ఊర్లు కొట్టుకుపోయే ప్రమాద పరిస్థితి ఏర్పడింది. అయినప్పటికీ ఎస్సారెస్పీ అధికారులు పట్టించుకోవడంలేదు. అంతేకాకుండా ఆ దోపిడీ దారుల ఆగడాలు ఇంతటితో ఆగలేదు మొరం తరలించగా తేలిన భూమిని ఇప్పుడు అక్రమంగా రిజిస్ట్రేషన్ ల పేరుతో అమాయకులకు అంటగట్టి డబ్బులు వసూలు చేసుకునే పని ముందు వేసుకున్నారని స్థానికులు అంటున్నారు. దీనికి రెవెన్యూ డిపార్ట్మెంట్లో కొంతమంది అధికారులను మచ్చిక చేసుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడానికి ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలు వెల్లవెత్తుతున్నాయి. ఎస్సారెస్పీ కాలువ కనుక వీరు చేసిన అన్యాక్రాంతమైన పనుల వలన కట్ట తెగినట్లయితే చుట్టుపక్కల ఎన్నో ఊర్లకు ఊర్లు, పంటలు, పశువులు కొట్టుకుపోయే పరిస్థితి నెలకొని ఉంది .కావున ఈ విషయమై ఎస్సారెస్పీ అధికారులు తక్షణమే స్పందించి అన్యాక్రాంతమైనటువంటి ఎస్సారెస్పీ భూములను స్వాధీనం చేసుకొని తగిన హద్దులను నిర్ణయించి కెనాలకు తగిన రక్షణ కల్పించి భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా చూడవలసిందిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి



– డాక్టర్ అనితా రెడ్డి...

తరంగాలు/హన్మకొండ జిల్లా ప్రతినిధి
పదవ తరగతి విద్యార్థులు ఇలాంటి ఒత్తిడిలోను కాకుండా పరీక్షలు రాయాలని డాక్టర్ అనితా రెడ్డి విద్యార్థులకు సూచించారు.ఆదివారం ది. నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ఆద్వర్యంలో హన్మకొండ , బాలసముద్రం లోని బి. సి. బాలికల హాస్టల్ విద్యార్థులకు ప్రెసిడెంట్ డాక్టర్ అనితా రెడ్డి పరీక్షల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.పిల్లలు సమయానికంటే ముందుగానే పరీక్షా కేంద్రాని వెళ్లాలన్నారు.పరీక్షలు రాయడానికి వెళ్లే ముందు అల్పాహారం తీసుకుని వెళ్ళాలని సూచించారు.ప్రభుత్వం పిల్లల చదువు కు ఎంతో కర్చు చేస్తూందని, తల్లిదండ్రులు పిల్లల ఎదుగుదల కోసం కష్టపడతారని పిల్లలు పరీక్షల పట్ల నిర్లక్ష్యము తో ఉండొద్దన్నారు. అనంతరం కే.యు రిటైర్డ్ ప్రొఫెసర్ సుమతి పిల్లలకు పరీక్షలు రాసే సమయం తీసుకోవాల్సిన మెలకువలు తెలిపారు. బాగా వచ్చిన జవాబులు ముందుగా రాయాలని, చేతి వ్రాత కుదురుగా ఉండాలని, పదానికి పదానికి మద్య గ్యాప్ ఉండాలని, హల్ టికెట్ నెంబర్ వేయడం మరచి పోవద్దని, అన్నీ రాసిన తరువాత మళ్లీ పేపర్ ఒక సారి సరి చూసుకోవాలని తెలిపారు. అనంతరం పిల్లలకు పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమం లో కే. యు. రిటైర్డ్ ప్రొఫెసర్ సుమతి, హాస్టల్ వార్డెన్ రజిత తదితరులు పాల్గొన్నారు.



# మహేందర్ కి ఘనమైన నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం

తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:
ఆదివారం రోజు కరీమాబాద్ అంబేద్కర్ భవన్లో శ్రీ కీర్తిశేషులు ఎరుకల మహేందర్ సంతాప సభ ఏర్పాటు చేసినారు. తెలంగాణా రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘము కరిమాబాద్ అధ్యక్షులు జక్కుల రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమం ముందుగా మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి మహేందర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించి మౌనం పాటించారు. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా బిఎస్ఐ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బొమ్మల అంబేద్కర్ పవన్ కమిటీ అధ్యక్షులు నీలం మల్లేశం దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షులు నాగపురి సంజయ్ బాబు మహిళా నాయకులు తరాల రాజమణి మరియు కుల పెద్దమనిషి కడారి కుమార్ చిన్ననాటి స్నేహితులు మొగిలి శెట్టి అనిల్ ముఖ్యఅతులుగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో మహేందర్ చేసిన సేవలు కొనియాడారు. ఎరుకల గట్టయ్య



సుశీల దంపతులకు ఏకైక కుమారుడిగా జన్మించినాడు. ప్రభుత్వం పాఠశాల లో విద్యను అభ్యసించి. పెద్దలు బొమ్మల్ల కట్టయ్య ఆలోచన విధానం తో ఆయన శిష్యుడు గా ఆచేలంచాలుగా ఎదిగి జిల్లా లో ఒక అంబేద్కర్ వాదిగా. సంఘ సమస్కర్తగా రాజకీయ నాయకుడు గా ఎదిగి కాంగ్రెస్ లో వున్నపుడు రాజీవ్ నగర్ కాలనీ ఏర్పాటు చేసి తరాల రాజమణి చర్మెన్ గా గౌరవ అధ్యక్షులు గా మహేందర్ కాలనీ వారికీ పిట్టలు యిపించారు.. అలాంటివి సేవకార్యక్రమాలు.. ఎన్నో యూత్ ఫెడరేషన్. అఖిలపక్షం ఏర్పాటు చేసి ఎన్నో సేవకార్యక్రమాలు చేసి ప్రతి ఒక్కరికి ఆప్తుడు అని కొనియాడారు. ఇట్టి సమావేశంలో వార్డ్ పెద్దలు భిక్షపతి మల్లేశం మహేందర్ మిత్రులు. నీలం స్వామి కుమార్ రమేష్ మధు సూరి, కళావతి సారయ్య ఐలయ్య మహేందర్ కుటుంబ సభ్యులు భార్య లత ఇద్దరు కూతుర్లు కుమారుడు బంధువులు యువజన సంఘ నాయకులు. మహిళలు పాల్గొన్నారు.

# మతోన్మాద,ఫాసిస్టు బిజెపి ని ఒడించడమే సామాజిక,వామపక్ష శక్తుల కర్తవ్యం కావాలి

-యంసిపిఐ(యు) పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ వల్లేపు ఉపేందర్ రెడ్డి
-తెలంగాణలో బి ఎల్ ఎఫ్ తోనే ప్రత్యామ్నాయ రాజకియం




తరంగాలు/హన్మకొండ ప్రతినిధి:
ఆదివారం రోజున హన్మకొండ జిల్లా కమిటీ సమావేశం గడ్డం నాగార్జున అధ్యక్షతన హన్మకొండ కిషన్ పుర లో నిర్వహించడం జరిగింది ఈ సమావేశ నికి ముఖ్య అతిథిగా యంసిపిఐ(యు) పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ వల్లేపు ఉపెందర్ రెడ్డి హాజరు అయి మాట్లాడుతూ. దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న అత్యంత ప్రమాదకర అంశం మతోన్మాదం ,పాసిజమని ఇది బిజెపి పాలిస్తున్న ఈ పది సంవత్సరాలలో మరింత బలపడిందని రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపిని ఓడించడమే సామాజిక, వామపక్ష శక్తుల తక్షణ కర్తవ్యం అని అన్నారు. నేడు వామపక్ష సామాజిక శక్తుల చైతన్య కార్యక్రమాలు బలహీనత వలన దేశంలో మతోన్మాదం ఫాసిస్టు విధానాలతో ప్రజలను విచ్ఛిన్నం చేసే పాలకులు పుట్టు కొస్తున్నారని అన్నారు. దేశంలో మతం కులం పేరుతోనే కాకుండా ఆర్థిక విధానాలతో ప్రజలను దీనస్థితి కూడా చేరుస్తున్నారని ఆరోపించారు. ఈ పది సంవత్సరాలలో బిజెపి యొక్క మత ఆర్థిక విధానాలను బలపరిచిన రాజకీయ పార్టీలు కూడా ప్రజలను దేశాన్ని విభజించు పాలించనే విధంగా ఉన్నాయని బిజెపి దాని బలపరిచే పార్టీల విధానాలను రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు ఎండ కట్టాలని ప్రజలను చైతన్యం చేసే సామాజిక వామపక్ష శక్తుల కర్తవ్యం మరింత కొనసాగాలని పిలుపునిచ్చారు.ప్రజల ఆకాంక్ష మేరకు ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బిఎల్ఎఫ్ తోనే రాజకీయ ప్రత్యామ్నాయం అని అన్నారు. పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం బంగారు తెలంగాణ పేరుతో అగ్రవర్ణాల ఆధిపత్యానికి ప్రజల ఆకాంక్షను అంటగట్టిందని ఆరోపించారు. సామాజిక ఆర్థిక రాజకీయ అవకాశాల నుండి ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలను దూరం పెట్టిందని అన్నారు. ఆర్ఎస్ఎస్ బజరంగ్ దళ్ మతోన్మాద సంస్థలను బలపరుస్తూ పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేసే విధానాలను ప్రవేశపెట్టి మనుధర్మ విధానాన్ని బలపరుచుకొని దేశాన్ని పరిపాలించడానికి ప్రయత్నం చేస్తుందని అంత దుర్మార్గపు బిజెపితో పాటు సెక్యులర్ ముసుగులో ఉన్న కాంగ్రెస్ ను కూడా ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బహుజన ప్రజానీకం ఓడించి బిఎల్ఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని తెలియజేశారు. దేశంలో రాష్ట్రంలో దోపిడి రహిత సమాజం, అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడమే మార్క్స్,అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజలు బలపరచాలని కోరినారు. ఈ సమావేశం లో జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నీల రవీందర్ మాస్ సావిత్రి జిల్లా కమిటీ సభ్యులు వక్కళ కిషన్ మంద భద్రయ్య రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల ఆర్థిక సాయం



తరంగాలు –పేద్దవంగర
మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన మచ్చ యాకమ్మ (64) వృద్ధాప్యం తో ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదె యాకయ్య, ఈదురు సత్యనారాయణ, ఈదురు సైదులు, ఈదురు యాకయ్య, సోమయ్య, రాంపాక రాములు, శ్రీకాంత్, వెంకన్న, జబ్బారి యాకయ్య సంయుక్తంగా రూ. 5 వేల ఆర్థిక సాయం అందించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో ఈదురు యాకయ్య, కారుపాటి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేరోజు అత్త కోడల్ల మృతి







తరంగాలు–యాదగిరిగుట్ట రూరల్
యాదగిరిగుట్ట మండలం దాతర్ పల్లి గొల్ల గుడిసెలులో ఆదివారం ఒకే రోజు అత్తా కోడలు మృతి చెందారు. అత్త గుండెపోటు తో మరణించగా ఆమే మృత దేహాన్ని ఇంటికి తీసుకువచ్చిన కోద్ది సేపటికే రోదిస్తూ..అపస్మారక స్థితి లోకి వేల్లిన కోడలును ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మృతి చెందినది. ఈ ఘటనతో గ్రామం లో విషాద చాయలు అలుముకున్నాయి.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

-రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలి...
-హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్
-ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు...
-వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా...



తరంగాలు/హనుమకొండ జిల్లా ప్రతినిధి
ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల తో కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలని , ప్రతి అంశం ఎన్నికల నిబంధనలకు లోబడి ఉంటుందని పేర్కొన్నారు . ఎన్నికల ఫిర్యాదులు, అనుమతులు, సువిద యాప్ ద్వారా ఆయా పార్టీల సభలు, సమావేశాలకు సంబంధించి ముందస్తు అనుమతులను పొందవచ్చని అన్నారు. రాజకీయ పార్టీలకు చెందిన వారు వారి బూత్ స్థాయి ఏజెంట్ల వివరాలను సమర్పించాలని కోరారు. ప్రచారాలను ఎప్పటికప్పుడు కమిటీల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యాజమాన్యాలు వారిద్వారా రాజకీయ పార్టీలకు సంబంధించిన పోస్టర్ నుండి పాంప్లెట్ వరకు ప్రింటింగ్ చేసే ప్రతిదానిపై ప్రెస్ పేరు, సెల్ ఫోన్ నెంబర్, తదితర వివరాలను తప్పక అచ్చువేయాలని, ఆ దిశగా స్పష్టమైన ఆదేశాలను ప్రింటింగ్ ప్రెస్ లకు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాలలో విద్యుత్, మంచినీరు, టాయిలెట్, షామియానా , దివ్యాంగుల కొరకు ర్యాంపులు, వీల్ చైర్ మొదలగు మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వ ఆస్తులపై వాల్ రైటింగ్, పోస్టర్లు, హోర్డింగులు, బ్యానర్లు తదితరాలన్ని 24 గంటల లోపు, అన్ని పబ్లిక్ స్థలాల్లో ఉన్న వాటిని 48 గంటల్లో, ప్రయివేటులో ఉన్న వాటిని 72 గంటల లోపు తొలగించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రచారాలకు అనుమతి లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారుల నివాసాల గోడలపై ఎలాంటి రాజకీయ ప్రచార గోడ ప్రతులు కరపత్రాలను అంటించకూడదన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో కరపత్రాలను తీసుకొని వచ్చి ప్రచారం చేయడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధమన్నారు. ప్రభుత్వ వాహనాలు రాజకీయ అవసరాలకు వాడరాదన్నారు. అనంతరం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ ఎన్నికలు అనేవి ప్రజాస్వామ్యంలో పండగ లాంటివి అని అన్నారు. ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తామన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డిఆర్ఓ వైవి గణేష్, హనుమకొండ ఆర్డిఓ వెంకటేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ.వి. శ్రీనివాసరావు, శ్యాంసుందర్, రజినీకాంత్, నేహాల్, లక్ష్మణ్, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బెల్టు షాపులపై దాడి

– మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్న పోలీసులు..




తరంగాలు – నాగిరెడ్డి
నాగిరెడ్డిపేట మండలంలోని తాండూర్. చిన్న ఆత్మకూర్. గ్రామాలలో అనుమతులు లేకుండా అక్రమంగా మద్యం అమ్ముతున్న బెల్టు షాపులపై ఆదివారం రోజు స్థానిక ఎస్సై రాజు ఆకస్మికంగా దాడి చేశారు. ఈ సందర్భంగా 89 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. మద్యం విక్రయిస్తున్న సందుల పోచయ్య .కోనేటి నరసింహులు .బేస్త ఆంజనేయులుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు. నాగిరెడ్డి పేట మండల వ్యాప్తంగా అనుమతి లేకుండా మద్యం అమ్మిన. బెల్టు షాపులు నిర్వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజు తెలిపారు.

## కెమిస్ట్, డ్రగ్గిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



**తరంగాలు- బాపట్ల**
కెమిస్ట్, డ్రగ్గిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎంఎల్ఎ కోన రఘుపతి అన్నారు. స్థానిక ఎంఎస్ఆర్ కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆవిర్భావ సభలో ఆయన మాట్లాడారు. సభకు గుంటూరు జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు కెపి రంగారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కోన రఘుపతి మాట్లాడుతూ మారుతున్న కాలమాన పరిస్థితులు, ఆహారపు అలవాట్లతో ప్రజలు ఆరోగ్య రుగ్మతలతో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన ఔషధాలను అందించడంలో కెమిస్ట్, డ్రగ్గిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. అసోసియేషన్ నూతన కార్యవర్గం బాపట్ల జిల్లాలో నూతనంగా ఏర్పాటైన కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా చీరాలకు చెందిన చెంచయ్య, కార్యదర్శిగా కెవి కుమార్, కోశాధికారి సూర్యనారాయణరావు (జంపని) ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా ఎంవి వేణు మాధవరావు, శ్రీహరిరావు, కొల్ల ప్రకాశరావు, కొత్తమాసు వెంకటేశ్వరరావు వ్యవహరించారు. కార్యక్రమంలో సీమాంధ్ర డ్రగ్ డీలర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి కె చంద్రశేఖర్, కోశాధికారి టివి సుబ్రహ్మణ్యం, మూర్తి, ఎస్విఆర్ కుమార్, కెమిస్ట్ డ్రగ్గిస్ట్ వ్యాపారులు పాల్గొన్నారు

# దగా చేసిన మోడీ

-విమర్శలపై జగన్ స్పందించాలి
-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

**తరంగాలు అమరావతి**
చిలకలూరిపేట సభలో ప్రధాని వ్యాఖ్యలు వట్టిమాటల జడివాన తప్ప ఈ రాష్ట్ర ప్రజలకు ఏం చేస్తామో చెప్పలేదని, వికసిత ఆంధ్రప్రదేశ్ డబ్బా కొట్టడం తప్ప ఇప్పటి వరకు ఏం చేశారో, వచ్చే ఐదేళ్లలో ఏం చేస్తారో చెప్పలేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు విమర్శించారు. ఈ మేరకు ఆదివారం ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో సమస్యల గురించిగానీ ఆఖరికి చిలకలూరిపేటకు కూతవేటు దూరంలో ఉన్న అమరావతి గురించి కూడా ప్రస్తావించకపోవడంతో మోడీ విద్రోహం బయటపడిందన్నారు. తెలుగులో మాట్లాడితే పొంగిపోతారని భావించారు తప్ప నిర్దిష్టమైన హామీలు ప్రకటించలేదని, జగన్ నవరత్నాలు వల్లెవేసినట్లు మోడీ పథకాలను వల్లెవేశారని తెలిపారు. పదేపదే డబుల్ ఇంజన్ సర్కారు అని చెబుతున్నారని, ఇది డబుల్ ఇంజన్ కాదని, డబుల్ నాటక సర్కారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీతో జతకడుతూనే జగన్ ప్రభుత్వాన్ని మోస్తున్న సర్కారని, 11 విద్యా సంస్థలు ఇచ్చానని చెప్పిన మోడీ ప్రహరీలు కూడా పూర్తికాలేదనే విషయం



తెలియదా? అని ప్రశ్నించారు. దేశ వ్యాప్తంగా రైతులు ఆందోళనలు చేస్తున్నా గిట్టుబాటు ధర గురించి ప్రస్తావించలేదని, పోర్టులు, బ్లూ ఎకానమీ అంటే ఆంధ్ర వనరులను అదానీకి అప్పనంగా కట్టబెట్టడమేనా అని విమర్శించారు. ఆయుష్మాన్ భారత్ పేరుతో 1.20 కోట్ల మందికి ఆరోగ్యం అందించామని చెప్పడం పచ్చి బూటకమని పేర్కొన్నారు. దానినే పదేపదే చెప్పుకోవడం సిగ్గుచేటని, ప్రజల ఆరోగ్యం డేటాతో ఫార్మా కంపెనీలను ఉద్ధరించడానికే ఆయుష్మాన్ భారత్‌ను తెచ్చారన్నది నగసత్యమని పేర్కొన్నారు. బాబూ, పవన్ మోడీని పొగడటానికే సరిపోయిందని, మోడీ మరలా ప్రధానయితే ఈ రాష్ట్రానికి ఏం చేస్తారో, ఏం కావాలో చెప్పలేకపోయారని, మోడీ విజనే తన విజనని చంద్రబాబు చెప్పడం ద్వారా తనకు ప్రత్యేక విజన్ లేదని తేలిపోయిందని పేర్కొన్నారు. ఎన్‌టిఆర్‌ను పొగిడితే చప్పట్లు కొట్టారని, అదే ఎన్‌టిఆర్ బాబ్రీ మసీదును కూలగొట్టడాన్ని వ్యతిరేకించారని, ఫెడరలిజాన్ని కాపాడటం కోసం నిలబడ్డారని, అవన్నీ మరిచిపోయి లౌకికవాదాన్ని పెకిలించే మోడీ సరసన చేరడం సిగ్గుచేటని పేర్కొన్నారు. మోడీ విమర్శలన్నీ ఇండియా బ్లాకుమీదే ఎక్కుపెట్టారని, దేశ వ్యాప్తంగా ఇండియా బ్లాకుకు వస్తున్న ఆదరణ చూసి మోడీ తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. టిడిపి, జనసేన, బిజెపి పొత్తు వినాశనకరమైందని, ఆంధ్రప్రదేశ్‌ను ధ్వంసం చేస్తుందని పేర్కొన్నారు. తెలుగు ప్రజలు మోడీ చేసిన అన్యాయాన్ని మర్చిపోరని, ప్రశ్నిస్తారని, బిజెపితో పొత్తును టిడిపి శ్రేణులూ ప్రశ్నించాలని కోరారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అవినీతి ప్రభుత్వమని మోడీ చేసిన వ్యాఖ్యలపై జగన్ స్పందించాలని కోరారు. లౌకికవాదులు, ప్రజాస్వామ్యవాదులు, అభివృద్ధిని కోరుకునేవారు, వామపక్షాలను ఇండియా బ్లాకును ఓట్లువేసి గెలిపించాలని, రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపికి సున్నా చుట్టి పంపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ తరపున రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రధాని మోడీ పాల్గొన్న చిలకలూరుపేట సభలో తొక్కిసలాట

-పలువురికి గాయాలు
-మోడీ ప్రసంగం ప్రారంభించగానే వెనుదిరిగిన ప్రజలు

**తరంగాలు- గుంటూరు జిల్లా ప్రతినిధి**
ప్రధాని మోడీ పాల్గొన్న చిలకలూరుపేట సభలో తొక్కిసలాట జరగడంతో కొందరికి గాయాలయ్యాయి. ప్రధాని రావడానికి గంట ముందు కొన్ని గ్యాలరీలు ఖాళీగా ఉండడంతో వేదికపై నుంచి మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు ప్రజలను ఆంక్షలు పెట్టి బయట ఉంచొద్దని, అందరినీ లోపలికి పంపాలని పోలీసు అధికారులకు సూచించారు. అప్పటి వరకు విఐపి, మీడియా గ్యాలరీలలోకి పాస్‌లు ఉన్న వారినే అనుమతించారు. పుల్లారావు సూచనతో ఒక్కసారి సాధారణ ప్రజలను కూడా ఈ గ్యాలరీల్లోకి వదిలారు. బారికేడ్లను తొలగించడంతో ఒక్కసారిగా వీటిలోకి ప్రవేశించడానికి ప్రయత్నించడంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. అప్పటికే ఉన్న మహిళలు, ప్రజాప్రతినిధులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. అచ్చెన్నాయుడు ప్రసంగం ప్రారంభించగానే సభా వేదికపైకి ప్రధాని మోడీ వచ్చారు. దీంతో, అచ్చెన్నాయుడు ప్రసంగం అర్ధాంతరంగా ఆపేశారు. తరువాత పవన కల్యాణ్ ప్రసంగం ప్రారంభించారు. తొక్కిసలాటలో పలువురికి గాయాలయ్యాయి. మధ్యాహ్నం మూడు గంటల వరకు గ్యాలరీలన్నీ ఖాళీగా ఉన్నాయి. ఎండ తీవ్రత తగ్గిన



తరువాత నాలుగు గంటలకు ఒక్కసారి ప్రజలు గ్యాలరీల్లోకి రావడంతో రద్దీ పెరిగింది. పోలీసు ఉన్నతాధికారులు, దిగువ స్థాయి అధికారులు, పార్టీల వలంటీర్ల నిర్వహణ లోపం స్పష్టంగా కనిపించింది. నారా లోకేష్ కూర్చున్న గ్యాలరీలోకి కూడా యువకులు చొచ్చుకురావడంతో ఆయన అక్కడ నుంచి నిష్క్రమించారు.

**మోడీ ప్రసంగం ప్రారంభం కాగానే వెనుదిరిగిన జనం**
ప్రధాని ప్రసంగం ప్రారంభం కాగానే ప్రజలంతా ఒక్కసారిగా లేచి బయటకు రావడం కన్పించింది. సభ ముగియకుండానే వెళ్లిపోతున్నారే మిటని వారిని ప్రశ్నించగా, చంద్రబాబు మాట్లాడడం అయిపోయిందిగా ఇంకెందుకు అని వారు సమాధానం ఇచ్చారు.

**ప్రధాని ప్రసంగానికి అంతరాయం**
ప్రధాని ప్రసంగిస్తున్న సమయంలో మైకులు మూడుసార్లు పనిచేయలేదు. దీంతో, ఆయన తన ప్రసంగాన్ని మూడుసార్లూ ఆపేశారు. అనువాదం చేయడానికి దగ్గుబాటి పురందీశ్వరి ఇబ్బంది పడ్డారు.

**రాజధాని ప్రస్తావన లేకుండానే ముగింపు**
రాజధాని జిల్లాలో సభ ఏర్పాటు చేసిన టిడిపి, జనసేన, బిజెపి ఈ అంశానికి ఏ మాత్రమూ ప్రాధాన్యత ఇవ్వలేదు. రాజధాని అంశాన్ని ప్రధాని ప్రస్తావించలేదు. దీంతో, రాజధానివాసులతో పాటు ఇతర ప్రాంతాల ప్రజలూ తీవ్ర నిరాశకు గురయ్యారు.

# సహాయక శిబిరంపై ఇజ్రాయిల్ పాశవిక దాడి

- 12 మంది మృతి
- పలువురికి తీవ్రగాయాలు
- 31,645కి పెరిగిన మరణాలు



**తరంగాలు-జెరూసలేం** : గాజాపై ఇజ్రాయిల్ పాశవిక దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. శనివారం సెంట్రల్ గాజాలో డెయిర్ అల్ బలాలోని నుసిరత్ సహాయక శిబిరంపై ఇజ్రాయిల్ సైన్యం దాడి చేయడంతో 12 మంది మరణించారు. చిన్నారులు, మహిళలతోసహా అనేక మంది గాయపడ్డారు. రెఫ్యూజీ క్యాంప్‌లోని మాతిర్ కుటుంబానికి చెందిన ఒక అపార్ట్‌మెంట్‌పై ఈ దాడి జరిగింది. దీంతో, ఆ ప్రదేశమంతా యుద్ధభూమిని తలపించింది. గాజాపై ఇజ్రాయిల్ దాడులతో ఇప్పటి వరకూ 31,645 మరణించినట్లు అధికారులు చెప్పారు. 73,676 మంది గాయపడ్డారు. మరోవైపు ఇజ్రాయిల్ అదుపులో దాదాపు 10 వేల మంది పాలస్తీనీయన్లు ఉన్నట్లు స్వచ్ఛంద్ధ సంస్థలు అంచనా వేస్తున్నాయి. చర్చలు పున:ప్రారంభం గాజాలో ఇజ్రాయిల్ కాల్పుల విరమణపైచర్చలు ఆదివారం నాడు ఖతార్‌లో పున:ప్రారంభమయ్యాయి. కాల్పులను ముగించడానికి హమాస్ ప్రతిపాదించిన మూడు దశల ప్రణాళికపై ఈ చర్చల్లో వాదనలు జరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. అమెరికా ఆయుధాలతోనే గాజాలో నరమేధం : ఆమ్నెస్టీ గాజాలో 30 వేలకు పైగా ప్రజల్ని హత్య చేయడానికి అమెరికా తయారు చేసిన ఆయుధాలనే ఇజ్రాయిల్ ఉపయోగించిందని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ విమర్శించింది. ఈ మేరకు ఆమ్నెస్టీ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. గాజాలో కాల్పుల విరమణను అమలు చేయాలని, ఇజ్రాయిల్‌కు అమెరికా ఆయుధాల సరఫరాను ఆపాలని ఆమ్నెస్టీ విజ్ఞప్తి చేసింది.

# మాజ్ చేస్తుంటే నలుగురు విదేశీ విద్యార్థులపై దాడి

-ఇద్దరి పరిస్థితి ఆందోళనకరం
-'జై శ్రీరామ్' నినాదాలు చేస్తూ దుండగుల దుశ్చర్య
-గుజరాత్ యూనివర్సిటీ హాస్టల్‌లో ఘటన

**తరంగాలు-గాంధీనగర్** : అహ్మదాబాద్‌లోని గుజరాత్ యూనివర్సిటీ అంతర్జాతీయ బాలుర హాస్టల్‌లో రంజాన్ సందర్భంగా నమాజ్ చేస్తున్నందుకు శనివారం అర్ధరాత్రి ఒక గుంపు దాడి చేయటంతో నలుగురు విదేశీ విద్యార్థులు గాయపడ్డారు. దీనిని హిందూత్వ శక్తుల దాడిగా కొందరు విద్యార్థులు, సాక్షులు చెప్తున్నారు. ఘటనపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వీరిలో తీవ్రంగా గాయపడిన ఇద్దరు విద్యార్థులు ఆస్పత్రిలో కోలుకుంటున్నారనీ, వారి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నదని చెప్పారు. ఘటన గురించి తెలుసుకున్న అహ్మదాబాద్ పోలీస్ చీఫ్ జిఎస్ మల్లిక్.. గుజరాత్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ నీర్జా గుప్తా ఆదివారం ఉదయం హాస్టల్‌కు చేరుకున్నారు. అనంతరం వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ.. దాడికి పాల్పడిన ఇరు గ్రూపుల మధ్య గతంలో కొంత ఉద్రిక్తత చోటుచేసుకున్నట్టు తెలుస్తున్నదని చెప్పారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆఫ్ఘనిస్తాన్, ఉజ్బెకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్‌లకు చెందిన విద్యార్థులు గుజరాత్ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ బాలుర హాస్టల్ బ్లాక్-ఎలో నిర్ణీత ప్రాంతంలో శనివారం అర్ధరాత్రి తరావీ



నమాజ్ చేస్తున్నారు. ఆ సమయంలో వారిపై దాడి జరిగింది. ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. కొంతమంది వ్యక్తులు ద్విచక్ర వాహనాలను ధ్వంసం చేస్తున్నట్టు కూడా వీడియోల్లో కనిపించింది.
పోలీసు కమిషనర్ మాలిక్ మీడియాతో మాట్లాడుతూ.. రాత్రి 10.30 గంటల ప్రాంతంలో విదేశీ విద్యార్థులు నమాజ్ చేస్తున్నప్పుడు 20-25 మంది అక్కడ ఎందుకు ప్రార్థనలు చేస్తున్నారంటూ బెదిరించారు. ఆ తరువాత వారిపై దాడికి దిగారని వివరించారు. "రాత్రి 10.51 గంటలకు పోలీసు కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందింది. రాత్రి 10.56 గంటలకు పిసిఆర్ వ్యాన్ సంఘటనా స్థలానికి చేరుకున్నది" అని మాలిక్ చెప్పారు. సంఘటనను తీవ్రంగా పరిగణించామని, కఠిన చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేసేందుకు తొమ్మిది బృందాలను ఏర్పాటు చేశామని, ఒక నిందితుడిని గుర్తించామని చెప్పారు. జమాల్‌పూర్ ఖాడియాకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇమ్రాన్ ఖేదావాలా మాట్లాడుతూ.. "రాత్రి 10.30 గంటలకు నమాజ్ సమయంలో 'జై శ్రీరాం' నినాదాలు చేస్తూ దాదాపు 30 మంది దుండగులు ఆ ప్రాంతంలోకి ప్రవేశించి విద్యార్థులపై దాడి చేశారని తెలిపారు. గాయపడిన నలుగురు విద్యార్థులలో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని అన్నారు. హాస్టల్ సెక్యూరిటీ సిబ్బంది సమక్షంలోనే ఈ ఘటన జరిగిందని ఖేదావాలా తెలిపారు.

## కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

- : కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు


**తరంగాలు- చీరాల**



అధికార వైసీపీ, టిడిపి కూటమి ప్రజా సంక్షేమాన్ని పక్కన బెట్టి సీఎం కుర్చీ కోసం ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ అభివృద్ధిని వదిలేశారని, రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు అన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చీరాల అసెంబ్లీ నుండి కాంగ్రెస్ ఎవరిని నిలబెట్టినప్పటికీ అందరూ కలిసి సమన్వయంతో పని చేయవలసి ఉంటుందని అన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని అన్నారు. ప్రజాస్వామ్య మునగడకే ప్రమాదం వచ్చిందని అన్నారు. మనం అందరం కష్టపడి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడానికి కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకోవలని అన్నారు. బాపట్ల పార్లమెంట్ స్థాయిలో అన్నీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను త్వరలో ప్రకటిస్తామని అన్నారు. కాంగ్రెస్ అంటేనే ఒక కుటుంబం లా అందర్నీ సమన్వయం చేసుకుంటూ అభ్యర్థుల ఆలోచనలు తెలుసుకొని ముందుకు పోతుందని అన్నారు. పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి నాయకత్వాన్ని బలోపేతం చేయడానికి ప్రజలందరూ పార్టీకి కృషి చెయ్యాలని అన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్‌కు విజయావకాశాలు రావాలన్నారు. రాబోయే ఎన్నికల్లో చీరాలలో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సయ్యద్ ఆలింబాబు, పిసిసి ప్రధాన కార్యదర్శి కరెద్దుల సురేష్, బాపట్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి గుత్తి ధనుంజయ, జిల్లా కార్యదర్శి ఎస్‌కె రహిమతుల్లా, పిసిసి మైనార్టీ సెల్ కార్యదర్శి కెవి ప్రసాదరావు, జిల్లా ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ దేవరకొండ కోటేశ్వరరావు, జిల్లా ఎస్‌సి సెల్ సెక్రెటరీ నీలం మోజేష్, ఎన్ రామరాజు, ఎన్ఎస్ఎస్ లక్ష్మి జ్యోతి, చంద్రశేఖరరావు, పఠాన్ రాజేష్, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి దామర్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# బిజినెస్

## బీపీఎల్ఆర్‌ని పెంచిన ఎస్బీఐ



న్యూఢిల్లీ, : దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ).. బెంచ్‌మార్క్ ప్రైమ్ లెండింగ్ రేటు(బీపీఎల్ఆర్)ని సవరించింది. ఈ నెల 15 నుంచి అమలులోకి వచ్చేలా బీపీఎల్ఆర్‌ని 15 శాతానికి పెంచింది. కానీ, మార్జినల్ కాస్ట్ ఆఫ్ లెండింగ్ రేటు(ఎంసీఎల్ఆర్)ని యథాతథంగా ఉంచింది. బేస్ రేటుని 10.25 శాతంగా కొనసాగించింది.ఒక్కరోజు కాలపరిమితి కలిగిన రుణాలపై ఎంసీఎల్ఆర్ రేటు 8 శాతంగా ఉంచిన బ్యాంక్ నెల ఎంసీఎల్ఆర్‌ని 8.20 శాతంగాను, మూడు నెలల రేటును 8.2 శాతం, ఆరు నెలల ఎంసీఎల్ఆర్‌ని 8.55 శాతంగా ఉంచింది. రుణ గ్రహీతలు అత్యధికంగా తీసుకునే ఏడాది కాలపరిమితి కలిగిన రుణాలపై రేటును 8.65 శాతంగా నిర్ణయించింది. అలాగే రెండేండ్ల రుణాలపై ఎంసీఎల్ఆర్ రేటును 8.75 శాతంగాను, మూడేండ్ల కాలపరిమితిపై 8.85 శాతానికి సవరించింది. ఈబీఎల్ఆర్ మారలేదు

## రతన్ టాటాకు పీవీ మెమోరియల్ అవార్డు



టాటా సన్స్ గౌరవ చైర్మన్ రతన్ టాటాకు మరో ప్రతిష్ఠాత్మక అవార్డు వరించింది. దాతృత్వ రంగంలో ఆయన చేసిన సేవలకుగాను పీవీ నర్సిహారావు మెమోరియల్ అవార్డుతో సత్కరించింది. ముంబైలో జరిగిన ఓ కార్యక్రమంలో ఈ అవార్డును రతన్ టాటాకు అందించారు. వ్యాపార ప్రపంచంలో రతన్ టాటా చాలా కీలకమైన వ్యక్తి, దాతృత్వంలో ఆయన చేసిన కృషికి, అవిశ్రాంత ప్రయత్నాలకు గుర్తింపు లభించినట్లు అయింది. ఏటా సంక్షేమం, మానవతా కారణాల కోసం అసాధారణమైన అంకితభావాన్ని ప్రదర్శించిన వ్యక్తులకు భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్మారక పురస్కారాన్ని అందిస్తున్నారు. ఈ సారి మాత్రం టాటా సన్స్ గౌరవ చైర్మన్ రతన్ టాటాను వరించింది. ఆయనకు వచ్చిన ఆదాయంలో సగం దాతృత్వాలకు కేటాయిస్తున్నారు. ఇందుకోసం ఏకంగా టాటా ట్రస్ట్‌ను ఏర్పాటు చేశారు కూడా. ఇలా కేటాయించిన నిధులను వైద్య, విద్య, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ సమతుల్యత కోసం వినియోగిస్తున్నారు. 86 ఏండ్ల వయస్సు కలిగిన రతన్ టాటాకు 2008 ఏడాదికిగాను పద్మ విభూషణ్, 2000కిగాను పద్మ భూషణ్ అవార్డుతో సత్కరించారు.

## రెండేండ్లలో భారీగా తగ్గిన ఫ్లిప్‌కార్ట్ విలువ కారణమిదేనా..?

ఈ-కామర్స్ సంస్థ ఫ్లిప్ కార్ట్ మార్కెట్ క్యాపిటలైజేషన్ గత రెండేండ్లలో సుమారు రూ.41 వేల కోట్లు (500 కోట్ల డాలర్లు) తగ్గిపోయింది. అమెరికా కేంద్రంగా పని చేస్తున్న ఫ్లిప్ కార్ట్ పేరెంట్ సంస్థ వాల్‌మార్ట్ 2022 జనవరి నుంచి 2024 ఈక్విటీ లావాదేవీల ప్రకారం ఈ గణాంకాలు వెలువడ్డాయి. 2022 జనవరిలో 40 బిలియన్ డాలర్ల విలువ గల ఫ్లిప్ కార్ట్ ఎం-క్యాప్, గత జనవరి నాటికి 35 బిలియన్ డాలర్లకు పడిపోయింది కానీ, తమ మార్కెట్ క్యాపిటలైజేషన్ తగ్గలేదని ఫ్లిప్‌కార్ట్ చెబుతోంది. ఫిన్ టెక్ సంస్థ ఫోన్‌పే కంపెనీ డీ మెర్జర్ వల్లే తమ మార్కెట్ క్యాపిటలైజేషన్ తగ్గిందని అంటున్నది. 2023లోనే ఫోన్ పే విడిపోయిందని ఫ్లిప్ కార్ట్ అధికార ప్రతినిధి చెప్పారు. ప్రస్తుతం ఫ్లిప్ కార్ట్ ఎం-క్యాప్ 38-40 బిలియన్ డాలర్ల మధ్య ఉంటుందని కంపెనీ వర్గాల కథనం. 2022లో ఫ్లిప్ కార్ట్ సంస్థలో వాల్ మార్ట్ 3.2 బిలియన్ డాలర్లకు తన 8 శాతం వాటాను తగ్గించుకున్నది. నాడు ఫ్లిప్‌కార్ట్ విలువ 40 బిలియన్ డాలర్లు. తిరిగి 2024 జనవరిలో తన వాటాను 10 శాతం పెంచుకోవడంతో 85 శాతానికి చేరింది. ఇందుకోసం 3.5 బిలియన్ డాలర్లు ఫ్లిప్‌కార్ట్‌కు వాల్‌మార్ట్ చెల్లించడం వల్ల ఈ-కామర్స్ సంస్థ ఎం-క్యాప్ 35 బిలియన్ డాలర్లకు చేరుకున్నది




## భారత్ మార్కెట్లోకి లగ్జరీ ఎంవీపీ కారు లెక్సస్ ఎల్ఎం 350హెచ్ ధరెంతంటే..?!

జపాన్ కార్ల తయారీ సంస్థ లెక్సస్ తన పాపులర్ లగ్జరీ ఎంపీవీ కారు లెక్సస్ ఎల్ఎం 350హెచ్ ను భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. లెక్సస్ ఎల్ఎం 350హెచ్ కారు లెక్సస్ ఫ్లాగ్ షిప్ మోడల్ కారు. దేశంలోనే అత్యంత ఖర్చుతో కూడుకున్న మల్టీ పర్పస్ వెహికల్ (ఎంపీవీ). లెక్సస్ ఎల్ఎం 350హెచ్ రెండు వేరియంట్లలో ఆవిష్కరించింది. రెండు వేరియంట్లు సెవెన్ సీటర్, ఫోర్ సీటర్లుగా అందుబాటులో ఉంటాయి. ఈ కారు ధర రూ.2 కోట్ల నుంచి రూ.2.5 కోట్లు (ఎక్స్ షోరూమ్) పలుకుతుందిటయోటా వెల్‌ఫైర్ నుంచి రూపుదిద్దుకున్న లెక్సస్ ఎల్ఎం 350 హెచ్.. జీఏ-కే మాడ్యులర్ ప్లాట్ ఫామ్ వేదికగా డిజైన్ చేశారు. స్టైకింగ్ స్పిండిల్ గ్రిల్లె, స్లీక్ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్స్, ఇన్నోవేటివ్ ఫాగ్ ల్యాంప్స్, ఎంబాడింగ్ సెన్స్ ఆఫ్ ఎక్స్‌ట్రావేగేంజ్ ఫ్రం ఎవ్రీ యాంగిల్ తదితర ఫీచర్లు ఉంటాయి. లెక్సస్ ఎల్ఎం లో ఎల్ఎం అంటే లగ్జరీ మూవర్ అని అర్థం. ఫోర్ సీటర్ వేరియంట్ కారులో ప్రీమియం సౌకర్యాలు ఉంటాయి. ప్రధానంగా ఫ్రంట్ అండ్ రేర్ ప్యాసింజర్స్, ఎయిర్ క్రాఫ్ట్ రీక్లైనర్ సీట్లు, 23-స్పీకర్ సరౌండ్ సౌండ్ సిస్టమ్, ఫోల్డ్ ఔట్ టాబ్లెట్, హీటెడ్ ఆర్మ్ రెస్ట్, యూఎస్బీ పోర్ట్స్ వంటి ఫీచర్లు కూడా జత చేశారు. 2.5 లీటర్ల ఫోర్ సిలిండర్ పెట్రోల్ హైబ్రీడ్ ఇంజిన్ (246 బీహెచ్పీ విద్యుత్, 239 ఎన్ఎం టార్క్) ఈ-సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్,



నికెల్ మెటల్ హైడ్రైడ్ బ్యాటరీ, ఆల్ వీల్ డ్రైవ్ సిస్టమ్, కంట్రోల్ ఆన్ వ్యారీ టెర్రైన్స్ వంటి ఫీచర్లు ఉంటాయి. నిరంతర ప్రయాణ క్వాలిటీ కోసం అడాప్టివ్ సస్పెన్షన్ సిస్టమ్, ప్రయాణికుల ప్రాధాన్యాలకు అనుగుణంగా సెన్సర్ బేస్డ్ క్లైమేట్ కంట్రోల్, ప్రయాణికులకు మన:శాంతి కలిగించే లెక్సస్ సేఫ్టీ సిస్టమ్ ం 3 అడాస్ సూట్ తదితర ఫీచర్లు ఉంటాయి. గతేడాది బుక్ చేసుకున్న వారికి లెక్సస్ తన లెక్సస్ ఎల్ఎం 350 హెచ్ కారు డెలివరీ చేస్తుంది. మెర్సిడెజ్ మే బ్యాక్ జీఎల్ఎస్, బెంట్లీ బెంటాయ్గా వంటి కార్లతో పోటీ పడుతుంది. భారత్ లోని ఎంపీవీ సెగ్మెంట్ ప్రమాణాలకు అనుగుణంగా రూపుదిద్దుకున్నదీ లెక్సస్ ఎల్ఎం 350హెచ్ కారు.

---

## జై షాపై 1983 వరల్డ్ కప్ విన్నింగ్ టీమ్ మెంబర్ ఫైర్

ఈ ఏడాది జూన్‌లో అమెరికా/వెస్టిండీస్ వేదికగా జరగాల్సి ఉన్న టీ20 వరల్డ్ కప్‌లో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని పక్కనబెట్టాలని భావిస్తున్నట్టు వస్తున్న వార్తలపై భారత మాజీ క్రికెటర్, 1983లో వరల్డ్ కప్ గెలిచిన జట్టులో సభ్యుడిగా ఉన్న కృతి ఆజాద్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. కోహ్లీని టీమ్ నుంచి తప్పించడానికి జై షాకు ఏం హక్కు ఉన్నదని..? అతడేమైనా సెలక్షన్ కమిటీలో సభ్యుడా..? అని నిలదీశాడు. జై షా ను ఉద్దేశిస్తూ 'అవివేకి' అని కామెంట్ చేశాడు.ఆజాద్ ట్విటర్ (ఎక్స్) వేదికగా స్పందిస్తూ 'జై షా ఎందుకు..? అతడేమైనా సెలక్టరా..? కోహ్లీని వరల్డ్ కప్ టీమ్ నుంచి తప్పించడానికి అగార్కర్‌కు బాధ్యతలు ఎందుకు అప్పజెప్పినట్టు..? కోహ్లీ పొట్టి ప్రపంచకప్ సెలక్షన్ నుంచి దూరంగా ఉండేందుకు గాను అతడు అగార్కర్‌కు మార్చి 15ను డెడ్‌లైన్‌గా విధించినట్టు సమాచారం. ఈ విషయంలో అగార్కర్ వల్ల కాకుంటే ఇతర సెలక్టర్లైనా ఈ పని చేయాల్సి ఉంటుంది. జై షా అంతకుముందే రోహిత్‌ను ఇదే విషయం అడిగితే అతడు కోహ్లీ లేకుండా తాము ఆడలేమని చెప్పినట్టు తెలుస్తోంది.




కోహ్లీ తప్పకుండా టీ20 వరల్డ్ కప్ ఆడాలి. అందుకు సంబంధించిన అధికారిక సమాచారం త్వరలోనే వెల్లడవ్వాలని ఆశిద్దాం. అవివేకులు (జై షాను ఉద్దేశిస్తూ) టీమ్ సెలక్షన్ ప్రక్రియలో పాలు పంచుకోవద్దు..' అని ట్వీట్ చేశాడు.

## పాక్‌కు షాకిచ్చిన విదేశీ కోచ్‌లు

# ఐపీఎలే ముఖ్యమన్న వాట్సన్


విదేశీ కోచ్‌లను తీసుకొచ్చి పాక్ జట్టు తలరాతను మార్చుదామనుకున్న పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఆశలపై ఇద్దరు ఫారెన్ కోచ్‌లు నీళ్లు చల్లారు. తమకు పాకిస్తాన్ క్రికెట్ జట్టు కోచ్ పదవేమీ అక్కర్లేదని, ప్రస్తుతం ఉన్న కాంట్రాక్టులు చాలంటూ తేల్చి చెప్పారు. హెడ్‌కోచ్ కోసం పీసీబీ.. ఆస్ట్రేలియా మాజీ ఆల్‌రౌండర్ షేన్ వాట్సన్‌తో పాటు విండీస్ దిగ్గజం డారెన్ సామిలను సంప్రదించగా ఆఖరి నిమిషంలో ఈ ఇద్దరూ హ్యాండ్ ఇచ్చినట్టు తెలుస్తోంది. సామి తనకు వెస్టిండీస్ పరిమిత ఓవర్ల హెడ్‌కోచ్ బాధ్యతలు ఉన్నాయని చెప్పగా వాట్సన్ మాత్రం తనకు ఐపీఎల్‌తో పాటు ఇతర లీగ్‌ల కాంట్రాక్టులు ఉన్నాయని పీసీబీకి చెప్పినట్టు పాక్ క్రికెట్‌లో జోరుగా చర్చలు సాగుతున్నాయి. పాకిస్తాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్)లో క్వెట్టా గ్లాడియేటర్స్‌కు కోచ్‌గా వ్యవహరించిన షేన్ వాట్సన్‌ను పాక్ హెడ్‌కోచ్‌గా నియమించడం ఖాయమేనని గతంలో వార్తలు వచ్చాయి.




ఇందుకు గాను వాట్సన్‌తో ఇప్పటికే పీసీబీ సంప్రదింపులు జరిపినట్టు, అతడికి వార్షిక వేతనం కింద భారీగా (2 యూఎస్ డాలర్లు.. భారత కరెన్సీలో సుమారు రూ. 17 కోట్లు) చెల్లించేందుకు సిద్ధమైందని వినిపించింది. కానీ వాట్సన్ మాత్రం ఫైనాన్షియల్ వ్యవహారాలను చాలా సీక్రెట్‌గా ఉంచాలని కోరినా ఈ విషయాలు సోషల్ మీడియాతో పాటు పాక్ మీడియాలో చక్కర్లు కొట్టడంతో అతడు నొచ్చుకున్నట్టు తెలుస్తోంది. వాట్సన్ ప్రస్తుతం ఐపీఎల్‌లో ఢిల్లీతో (అసిస్టెంట్ కోచ్) పాటు యూఎస్ఎ లీగ్‌లోనూ కోచ్‌గా సేవలందిస్తున్నాడు. ఈ లీగ్స్‌తో పాటు ఇంటికీ సమయాన్ని కేటాయించాలని అతడు కోరుకుంటున్నాడని అందుకే ఈ ఆఫర్‌ను తిరస్కరించినట్టు తెలుస్తోంది. వాట్సన్, సామిలు ఇచ్చిన షాక్‌తో పీసీబీ మళ్లీ హెడ్‌కోచ్‌ల కోసం వెతుకులాట మొదలుపెట్టింది. ఏప్రిల్‌లో పాకిస్తాన్.. స్వదేశంలో న్యూజిలాండ్ తో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ నాటికి ఆ జట్టు హెడ్‌కోచ్‌ను వెతికిపట్టుకోవాల్సి ఉంది. ప్రస్తుతానికి పాకిస్తాన్‌కు విదేశీ కోచ్ ఇప్పటికిప్పుడు కష్టమే గానీ న్యూజిలాండ్ సిరీస్ వరకు లోకల్ కోచ్‌లతో మమ అనిపించి టీ20 వరల్డ్ కప్ నాటికైనా పూర్తిస్థాయి కోచ్‌ను నియమించాలని పీసీబీ భావిస్తోంది. ఈ మేరకు యూనిస్ ఖాన్, మహ్మద్ యూసుఫ్, ఇంజమామ్ ఉల్ హక్, మోయిన్ ఖాన్‌ల పేర్లను పరిశీలిస్తున్నట్టు సమాచారం.

# స్పోర్ట్స్

## హైదరాబాద్‌లో వరల్డ్ కప్ హీరో ఆరెంజ్ ఆర్మీ స్టార్ల ఎంట్రీ అదిరిందిపో




ప్రపంచ క్రికెట్‌లో ఎంతో పాపులర్ అయిన ఐపీఎల 2024) కొత్త సీజన్ కోసం స్టార్ క్రికెటర్లు భారత్‌కు విచ్చేస్తున్నారు. విదేశీ ఆటగాళ్లంతా ఒక్కరొక్కరుగా తమ ఫ్రాంచైజీ హోటల్‌లో అడుగుపెడుతున్నారు. ఆదివారం ఉదయం సన్‌రైజర్స్ హైదరాబాద్ స్టార్ ట్రావిస్ హెడ్ కూడా హైదరాబాద్ చేరుకున్నాడు. వరల్డ్ కప్ హీరోకు హోటల్‌లో ఘన స్వాగతం లభించింది. మాజీ కెప్టెన్ ఎడెన్ మర్క్‌రమ్, హెడ్‌కోచ్ డానియల్ వెటోరీ, హెన్రిచ్ క్లాసెన్‌లు సైతం ఆరెంజ్ ఆర్మీ క్యాంప్‌లో చేరారు. దాంతో, హైదరాబాద్ జట్టు ఇప్పుడు ఫుల్ జోష్‌లో ఉంది.

## ఈ సాలా కప్ ఆర్సీబీదే.. బెంగళూరు ట్రోఫీ 'బెంగ' తీర్చిన అమ్మాయిలు



17 సంవత్సరాల కల నెరవేరింది. బెంగళూరు బెంగ తీరింది. 2008లో ఐపీఎల్ మొదలైన నాటి నుంచి గత సీజన్ వరకూ ట్రోఫీ కోసం పట్టువదలని విక్రమార్కుడిలా పోరాడుతున్న ఆ జట్టుకు ఎట్టకేలకు 'ఛాంపియన్' హోదా దక్కింది. కీలక మ్యాచ్‌లలో ఓటములను అలవాటుగా చేసుకుని సమిష్టితత్వాన్ని డ్రెస్సింగ్ రూమ్‌లో వదిలిపెట్టి అభిమానుల ఆశలను అడియాసలు చేసిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఎట్టకేలకు ఆ జట్టు ఫ్యాన్స్ సగర్వంగా కాలర్ ఎగరేసే ప్రదర్శన చేసింది. ఐపీఎల్‌లో ప్రతి సీజన్ మొదలయ్యే ముందు 'ఈ సాలా కప్ నమ్దే' అంటూ హంగామా చేసి తీరా కీలక మ్యాచ్‌లలో ఓడిపోతూ ఉత్తచేత్తో వెనుదిరిగే పురుషుల జట్టుకు అందని ద్రాక్షగా ఉన్న 'టైటిల్ విజేత' కలను ఉమెన్స్ ప్రీమియర్‌ల లీగ్ (డబ్ల్యూపీఎల్)లో అమ్మాయిలు నెరవేర్చారు. తొలి సీజన్‌లో పురుషుల జట్టు మాదిరిగానే విఫలమైనా రెండో సీజన్‌లో మాత్రం విజేతగా నిలిచారు. డబ్ల్యూపీఎల్ 2024 ఫైనల్ పోరులో ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించిన ఆర్సీబీ ఛాంపియన్స్‌గా తొలి ట్రోఫీని సొంతం చేసుకుంది




# 'ఉస్తాద్ భగత్ సింగ్' టీజర్‌కి ముహూర్తం ఫిక్స్.?

టాలీవుడ్ హీరో పవన్ కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రాలలో ఒకటి 'ఉస్తాద్ భగత్ సింగ్' . ఈ సినిమాకు గబ్బర్ సింగ్ ఫేమ్ హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తుండగా.. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ బిగ్ అప్‌డేట్ ఇవ్వనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించి ఎక్స్ వేదికగా మైత్రి మూవీ మేకర్స్ అప్‌డేట్ ఇచ్చారు"ఎక్స్‌పెక్ట్ ది అన్? ఎక్స్‌పెక్టెడ్" అంటూ మార్చి 19 డేట్‌తో ఓ పోస్ట్ పెట్టింది ఈ మూవీ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్. ఇక ఈ పోస్టులో పవన్ కళ్యాణ్ డబ్బింగ్ సెషన్‌లో పాల్గొన్న ఫొటోలు కనిపించాయి. అంటే మార్చి 19న ఈ సినిమా టీజర్‌ను రిలీజ్ చేస్తున్నారని ఫ్యాన్స్ ఫిక్స్ అయిపోయారు. అందుకే పవన్ డబ్బింగ్ చెబుతున్న ఫొటోలను పోస్ట్ చేశారంటూ కామెంట్లు పెడుతున్నారు. ఇక ఈ ట్వీట్‌ను "లెట్స్ డూ ఇట్ ఎగైన్" అంటూ డైరెక్టర్ హరీష్ శంకర్ రీట్వీట్ చేశారు. మొత్తానికి ఒక్క అప్‌డేట్‌తో ఉస్తాద్ భగత్ సింగ్ హ్యాష్ ట్యాగ్ ట్విట్టర్‌లో తెగ ట్రెండ్ అవుతుంది

# అలా చేస్తానని అసలు ఊహించలేదు..
## సమంత ఇంట్రెస్టింగ్ కామెంట్స్..




భారతీయ సినీ పరిశ్రమలో దాదాపు 14 సంవత్సరాలుగా టాప్ హీరోయిన్?గా ఓ వెలుగు వెలుగుతున్న కథానాయిక సమంత. ఏమాయ చేసావే అంటూ తెలుగు తెరకు పరిచయమై.. ఆ తర్వాత అతి తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సంపాదించుకున్న తార. అందం, అభినయంతో ఎంతో మంది అభిమానులను సంపాదించుకుంది. కానీ వ్యక్తిగత జీవితంలో ఎదురైన సంఘటనలతో ఆమె లైఫ్ మలుపులు తిరిగింది. వరుస అవకాశాలతో నంబర్ వన్ హీరోయిన్ గా దూసుకుపోయిన ఆమె.. ఇప్పుడు సినిమాలకు దూరంగా ఉంటుంది. మానసిక సంఘర్షణ.. మయోసైటిస్ సమస్యలతో పోరాడుతూ తిరిగి వెండితెరపై మెరిసేందుకు ప్రయత్నిస్తుంది. కొన్నాళ్ల క్రితం ఇమ్యూనిటీ బూస్టింగ్ ట్రీట్మెంట్ తీసుకున్న సామ్.. ఇప్పుడు విశ్రాంతి తీసుకుంటుంది. ఇప్పుడిప్పుడు తిరిగి సినిమాలకు సంబంధంచిన వేడుకలలో పాల్గొంటుంది. ఇటీవల ఇండియా టూడే కాన్ క్లేవ్ 2024కు హాజరయిన సామ్.. తన కెరీర్ లో చేసిన అత్యంత కష్టతరమైన పాత్ర గురించి చెబుతూ.. ఆ విషయంలో ఇప్పటికీ గర్వపడుతున్నానని చెప్పుకొచ్చింది. ఇటీవల ఇంటర్వ్యూలో సిటాడెల్ చిత్రీకరణ అత్యంత తీవ్రమైన పరిస్థితులలో జరిగిందని.. ఈ మూవీ షూటింగ్ జరుగుతున్న సమయంలో తాను శారీరకంగా బలహీనంగా ఉన్నానని చెప్పుకొచ్చింది. " సిటాడెల్ సినిమాలో నేను పోషించిన పాత్రలో నా జీవితంలోనే అత్యంత కష్టతరమైన పాత్ర. ఎందుకుంటే ఆ సిరీస్ షూటింగ్ జరుగుతున్న సమయంలో నేను బలహీనంగా ఉన్నాను.. అందుకే నాకు సిటాడెల్ సిరీస్ ఇప్పటికే సక్సెస్ అయ్యిందని భావిస్తున్నాను. ఎందుకంటే కష్టమైన పరిస్థితులలో ఆ సిరీస్ కంప్లీట్ చేశాను. నేను ఆ సిరీస్ పూర్తి చేస్తానని అసలు అనుకోలేదు. మళ్లీ దాని గురించి అడుగుతుంటే.. ఇప్పుడు నేను చాలా గర్వపడుతున్నాను అని మాత్రం చెప్పగలను" అంటూ చెప్పుకొచ్చింది. సిటాడెల్ చిత్రీకరణ సమయంలోనే తనకు మయోసైటిస్ సమస్య ఉన్నట్లు నిర్ధారణ అయిందని.. ఆ తర్వాత ఖుషి చిత్రంలోనూ నటించినట్లు తెలిపింది. ఖుషి సినిమాలో మయోసైటిస్ సమస్య మరింత ఇబ్బంది పెట్టడంతో నటన నుంచి కొంతకాలం పాటు విరామం తీసుకోవాలని నిర్ణయించుకున్నట్లు చెప్పుకొచ్చింది. సిటాడెల్ సిరీస్ కు రాజ్, డీకే దర్శకత్వం వహించారు. ఇందులో బాలీవుడ్ హీరో వరుణ్ ధావన్ ప్రధాన పాత్రలో నటించారు. ఇటీవలే ఈ సిరీస్ డబ్బింగ్ పనులు పూర్తి చేసింది. త్వరలోనే ఈ సిరీస్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది.



# నా ధైర్యానికి కారణం అమ్మే!

బాలీవుడ్ నటి సారా అలీఖాన్ కెరీర్‌లో ఒక్కో అడుగూ జాగ్రత్తగా వేస్తూ ముందుకు వెళ్తున్నది. ఆమె నటించిన 'మర్డర్ ముబారక్' సినిమా ఓటీటీలో మంచి హిట్ సాధించింది. తాజాగా ఆమె 'యే వతన్ మేరే వతన్' చిత్రంలో నటిస్తున్నది. నటుడు సైఫ్ అలీఖాన్, అమృతా సింగ్ ముద్దుల కూతురు సారా బాల్యం ఆడిందే ఆటగా ఏం సాగలేదు. సైఫ్, అమృత విడిపోవడంతో ఆమె తల్లి దగ్గరే ఎక్కువగా పెరిగింది'నా ధైర్యం మా అమ్మే! సింగిల్ మదర్‌కు ఎన్నో సవాళ్లు ఉంటాయి. వాటిని అమ్మ అధిగమించి, నన్ను పెంచిన తీరు అబ్బురమనిపిస్తుంటుంది. అమ్మ పెంపకంలో నేను ఇండిపెండెంట్‌గా పెరిగాను. మన కోసం ఎవరో వచ్చి, ఏదో చేస్తారని అనుకోవద్దని చిన్నప్పుడే అర్థమైంది. నా ధైర్యానికి కారణం అమ్మే!' అని చెప్పుకొచ్చింది సారా. పరిస్థితులకు తగ్గట్టుగా ఉండగలగడం చెప్పినంత తేలిక కాదంటుందామె. 'చాలాసార్లు మనం అనుకున్నట్టుగా ఏదీ జరగకపోవచ్చు. అలాంటప్పుడు చాలా కోపం, చిరాకు కలుగుతాయి. కానీ, ఒక సమస్యను మనం చూసే కోణాన్ని బట్టి దాని పరిష్కారం ఉంటుంది. ఆ పరిస్థితులను అర్థం చేసుకునే శక్తియుక్తులు అమ్మ దగ్గరే నేర్చుకున్నాను' అంటుంది సారా అలీఖాన్



# యశ్ కు జోడీగా కరీనాకపూర్.?

'కేజీఎఫ్' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత కన్నడ స్టార్ హీరో యష్ చేస్తున్న చిత్రం 'టాక్సిక్?. యాశ్ 19గా తెరకెక్కనున్న ఈ సినిమాకు జాతీయ అవార్డు గ్రహీత గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తుండగా.. కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్న ఈ చిత్రం త్వరలోనే షూటింగ్ ప్రారంభించనుంది. అయితే ఈ మూవీలో హీరోయిన్‌గా ఎవరు నటిస్తున్నారు అనే విషయంపై ఇంకా క్లారిటీ రాలేదు. మొదట ఈ మూవీలో యశ్?కు జోడీగా సాయిపల్లవి నటించనున్నట్లు టాక్ నడిచింది. ఆ తర్వాత ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ నటి కరీనాకపూర్ ఎంపికైనట్లు వార్తలు వస్తున్నాయి.

అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కరీనా తన తదుపరి ప్రాజెక్ట్ గురించి ఆసక్తికర విషయాలను పంచుకుంది. బాలీవుడ్ భామలు టబు, కరీనా కపూర్ ఖాన్ కృతిసనన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'క్రూ'. . ఈ సినిమా మార్చి 29 ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా కరీనా మాట్లాడుతూ.. నేను త్వరలో ఓ భారీ ప్రాజెక్టుతో దక్షిణాది చిత్రసీమలోకి అడుగుపెట్టబోతున్నా. అది పాన్ ఇండియా ప్రాజెక్టు. నేను ఎక్కడ షూటింగ్ చేస్తానో నాకు ఇంకా తెలియదు. మొదటిసారి ఇలాంటి సినిమాలో పనిచేస్తున్నాను' అని చెప్పుకొచ్చారు. దీంతో కరీనా నటించేది యష్ మూవీనే అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు

# గోల్డ్ స్మగ్లింగ్ చేస్తున్న టబు, కరీనా, కృతిసనన్..

బాలీవుడ్ భామలు టబు, కరీనా కపూర్ ఖాన్, నేషనల్ అవార్డు విన్నర్ కృతిసనన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'క్రూ'. లూటేకేస్' ఫేమ్ రాజేష్ కృష్ణన్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాను ఏక్తాకపూర్, రియాకపూర్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాను మార్చి 29న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్ విడుదల చేయగా యూట్యూబ్‌లో రికార్డు వ్యూస్‌తో దూసుకుపోతుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ ట్రైలర్ గమనిస్తే.. ఈ ముగ్గురు ఎయిర్ హొస్టెస్‌లుగా పనిచేస్తూ.. ఇల్లీగల్‌గా గోల్డ్ స్మగ్లింగ్ చేస్తున్న వారి వద్ద నుంచి వీరు గోల్డ్ దొంగిలించడం. అక్కడ నుంచి కథ ఎలా మలుపు తిరిగింది అనేది సినిమా స్టోరీ. ఇక ఈ చిత్రంలో పంజాబీ యాక్టర్ దిల్జీజ్ దోసాంజ్, కపిల్ శర్మ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు



Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**